


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## మామిడి రైతులకు మద్దతు ధర కల్పిస్తాం

- పరిశ్రమల్లో వసతుల కల్పనకు కృషి చేస్తాం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

5

రైతులకు శుభవార్త..

# రేపు అన్నదాత సుఖీభవ నిధుల జమ

- రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు జమ
- పీఎం కిసాన్ రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ రూ.5 వేలు..మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లోకి
- కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- 10 వేల పైచిలుకు రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం
- రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర మంత్రులు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని ఆదేశం
- తొలి విడతలో రూ.3174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

వివరాలు 2




- రెండు విడతల్లో రూ.రూ.6309.44 కోట్ల మేర రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయం

## కార్యకర్తలకు స్ఫూర్తి.. ఆగయ్య

### కళ్యాడపు మృతిపట్ల సీఎం చంద్రబాబు విచారం




అమరావతి (చైతన్య రథం): టీడీపీ సీనియర్ నేత, ఎన్టీఆర్ వీరాభిమాని కళ్యాడపు ఆగయ్య మరణంపట్ల సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచీ పార్టీకి సేవలందిస్తోన్న ఆగయ్యను ఈ మధ్యనే మహానాడు వేదికగా నేను, బాలకృష్ణ సత్కరించుకున్నామని ఎక్స్ వేదికపై పెట్టిన పోస్టులో గుర్తు చేసుకున్నారు. ఎంతో అంకితభావంతో పార్టీకి ఆగయ్య చేసిన సేవలు చిరస్మరణీయం... కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆగయ్య కుటుంబీకులకు సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

### ప్రైవేటైజేషన్ కాదు..

# ప్రగతి వైపు ప్రస్థానం

- ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ బలోపేతం
- 17 నెలల కాలంలో రూ.15 వేల కోట్ల సాయం అందించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
- ఉత్పత్తి సామర్థ్య వినియోగం 48 నుంచి 80 శాతానికి పెంపు
- దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాల ఆర్థిక సాయం
- నాడు స్టీల్‌ప్లాంట్ నష్టాల్లో ఉన్నా పట్టించుకోని జగన్
- పైపెచ్చు భూములు అమ్మేసేందుకు కుట్రలు
- అప్పుడూ.. ఇప్పుడూ ప్లాంట్‌ను నిలబట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి

3



## తీవ్రంగా కలచివేసింది

### సౌదీ ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

*అమరావతి (చైతన్యరథం): సౌదీ అరేబియాలో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లినవారు మరణించడం బాధాకర మన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తున్న బస్సు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో దుర్ఘటన సంభవించింది.*

# సౌదీలో ఘోర దుర్ఘటన



- రోడ్డు ప్రమాదంలో 45మంది యాత్రికుల దహనం
- డీజిల్ ట్యాంకర్ ఢీకొన్న యాత్రికుల బస్సు
- మృతులంతా హైదరాబాదీలే..

14

## మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి



సౌదీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా నుంచి మదీనా వెళ్తున్న హైదరాబాద్ వాసులు ఈ ప్రమాదంలో సజీవ దహనం కావడం ఘోరమైన విషాదం అన్నారు. మృతులకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నానన్నారు.

## నవ్యాంధ్రలో నూతన శకానికి నాంది

- సీఐఐ సదస్సుతో శ్రీకారం
- ఫలించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి
- భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషీ
- అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యం, అన్ని ప్రాంతాలకూ సమానంగా పెట్టుబడులు
- వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు

4

## చంద్రబాబు, లోకేష్ విజన్‌తోనే ఏపీకి పెట్టుబడులు

- ఓర్వలేక వైసీపీ నేతల విషప్రచారం
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ

2

### చంద్రబాబు-లోకేష్ నాయకత్వంలో

## పెట్టుబడుల స్వర్ణయుగం

- రాష్ట్రంలో కొత్తవృద్ధి శకం ఆరంభం
- సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడులే ఇందుకు నిదర్శనం
- 2027 నాటికి దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



2

## సతీష్ హత్య కేసులో దోషులను వదిలేది లేదు

- వైసీపీ నేతల హస్తంపై అనుమానాలు
- ఆత్మహత్యగా చిత్రీకరించడం సిగ్గుచేటు
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

5

## వైద్యుల పనితీరుపై నివేదిక ఇవ్వాలి

- నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు
- బాగా పనిచేసే వారికి ప్రోత్సాహం
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

5

చైతన్యరథం

చంద్రబాబు-లోకేష్ నాయకత్వంలో

## పెట్టుబడుల స్వర్ణయుగం




- రాష్ట్రంలో కొత్తవృద్ధి శకం ఆరంభం
- సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడులే ఇందుకు నిదర్శనం
- 2027 నాటికి దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల స్వర్ణయుగం ప్రారంభయిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో కనీవినీ ఎరుగని రీతిలో రూ.13.25 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలు కుదరటం ఇందుకు నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నేతృత్వంలో తిరిగి పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించటమే కాకుండా, ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ విశ్వసనీయతను పునరుద్ధరించగలిగామన్నారు. చంద్రబాబు దార్శనికతకు, పాలనా దక్షతకు ఇది బలమైన నిదర్శనమన్నారు. మంత్రి లోకేష్ ప్రపంచ దేశాల్లో విస్తృతంగా పర్యటించి, రోడ్ షోలు నిర్వహించి, నిరంతర సంప్రదింపులతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేందుకు బాటలు వేశారన్నారు. అందువల్లే అసాధారణ రీతిలో పెట్టుబడులు వెల్లువెత్తాయన్నారు. రాష్ట్ర ఆర్థికవృద్ధితో పాటు, యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతరం సాగించిన కృషి ఫలితమే ఈ పెట్టుబడుల వెల్లువ అన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, మంత్రి లోకేష్ అవిశ్రాంత, సాంకేతికత ఆధారిత ప్రయత్నాలతో 2047 నాటికి భారతదేశంలో నంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ రోజు జరుగుతున్న పరిణామాలు వారిద్దరి నాయకత్వంలో రాష్ట్రంలో కొత్తవృద్ధి శకం ప్రారంభమయిందని పల్లా స్పష్టం చేశారు.

## రైతులకు శుభవార్త..

# రేపు అన్నదాత సుఖీభవ నిధుల జమ



- రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు జమ
- పీఎం కిసాన్ రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ రూ.5 వేలు.. మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లోకి
- కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు
- 10 వేల పైచిలుకు రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం
- రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర మంత్రులు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని ఆదేశం
- తొలి విడతలో రూ.3174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- రెండు విడతల్లో రూ.రూ.6309.44 కోట్ల మేర రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయం

అమరావతి (చైతన్యరథం): రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల 19న అన్నదాత-సుఖీభవ పథకం రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. పీఎం కిసాన్ నిధులతో కలిపి ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్ర వాటా రూ.5 వేలు చొప్పున మొత్తం 7 వేలు జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనుంది. రెండు విడతల్లో కలిపి పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.6309.44 కోట్ల రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. రెండో విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.2342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.792.09 కోట్లు రైతులకు చెల్లించనున్నారు. పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతలో గత ఆగస్టు నెలలో నెలలో రూ.3174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ నెల 19వ తేదీ వైఎస్సార్ కడప జిల్లా కమలాపురంలో పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల జమ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి పర్యటన అనంతరం మధ్యాహ్నం కమలాపురం వెళ్లి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కార్యక్రమంలో పాల్గోవాలని సీఎం సూచించారు. 10 వేల పైచిలుకు రైతు సేవా కేంద్రాల్లో నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల ఖాతాల్లో నిధుల విడుదల మాత్రమే కాకుండా...వ్యవసాయరంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని సీఎం సూచించారు. అగ్రిటెక్, డిమాండ్ ఉన్న పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం పెంపు, పకృతి సేద్యం, భూసార పరీక్షలు, పంట ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా అధిక ధర వచ్చేలా చేయడం వంటి అంశాలపై రైతాంగానికి అవగాహన కలిగించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

### అర్హులందరికీ పథకం అమలయ్యేలా చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు



**టెక్కలి:** ఈ నెల 19న రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేస్తున్నందున.. రాష్ట్ర ప్రభుత్వ వాటా కలిపి రైతుల ఖాతాల్లో మొత్తం రూ.7 వేలు జమ చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలన్నారు. రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఎన్‌పీసీఏలో ఇన్‌యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సన్వయం చేసుకుని పర్యవేక్షించి వాటిని సరిచేయాలని సూచించారు. ఆర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని సూచించారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే సందేశాలు వెళ్లాలి.. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. తొలి విడతలో నిధులు జమకాలేదని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమోదు కానివి, అర్హత ఉన్నవారికి కూడా అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

# పీ 4తో పేదరిక నిర్మూలన సీఎం చంద్రబాబు లక్ష్యం

- అందుకనుగుణంగా అధికారులు పనిచేయాలి
- ప్రకాశం జిల్లా అన్ని రంగాల్లో వృద్ధి సాధించేలా చర్యలు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): పీ 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. సోమవారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో పీ 4, స్వర్ణాంధ్ర విజన్, జిల్లాలో ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలో సాధించిన వృద్ధి, సాధించవలసిన అభివృద్ధిపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ రంగంలో జిల్లాలో సాధించిన వృద్ధి గణాంకాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ రంగంలో ఇంకా సాధించవలసిన అభివృద్ధిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, జీవాల పెంపకంపై ఔత్సాహిక రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకుపోయి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలన్నారు. సేవల రంగం, పారిశ్రామిక రంగంపై అధిక దృష్టి కేంద్రీకరించి యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే విధంగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలన్నారు. చిన్న పరిశ్రమలు స్వయం ఉపాధి దిశగా ఆదాయ వనరులుగా మారుతాయన్నారు. జిల్లాలో ఉన్న బంగారు కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్న మంత్రి, బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే వారిని ప్రోత్సహించాలని, గ్రామాలను, మండలాలను దత్తత తీసుకునే విధంగా దాతలను ప్రోత్సహించాలన్నారు. మండలాల స్థాయిలో సాధించిన అభివృద్ధి వివరాలతో పాటు గ్రామపంచాయతీ, సచివాలయాల పరిధిలో సాధించిన అభివృద్ధి వివరాలను సమగ్రంగా సేకరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలు సర్వతోముఖాభివృద్ధి సాధించే విధంగా వారిని చైతన్యవంతుల్ని చేయలన్నారు. ప్రకాశం జిల్లా అన్ని రంగాల్లో సమ్మిళిత అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని మంత్రి డా. స్వామి ఆదేశించారు.

### అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు

అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో డీఆర్డీఏ వెలుగు జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ వెలుగు ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, సబ్సిడీ రుణాలపై సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, రుణాలు అందించాలన్నారు. లబ్ధిదారులను గుర్తించి రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఈ నెలాఖరులోపు మండలాల వారీగా రుణాల మంజూరు కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. వెలుగు సిబ్బంది పనితీరును అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా పనిచేయని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

చైతన్యరథం

# ప్రైవేటైజేషన్ కాదు...

# ప్రగతి వైపు ప్రస్థానం



- ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ బలోపేతం
- 17 నెలల కాలంలో రూ.15 వేల కోట్ల సాయం అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఉత్పత్తి సామర్థ్య వినియోగం 48 నుంచి 80 శాతానికి పెంపు
- దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాల ఆర్థిక సాయం
- నాడు స్టీల్‌ప్లాంట్ నష్టాల్లో ఉన్నా పట్టించుకోని జగన్
- పైపెచ్చు భూములు అమ్మేసేందుకు కుట్రలు
- అప్పుడూ.. ఇప్పుడూ ప్లాంట్‌ను నిలబట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రుల హక్కు...విశాఖ ఉక్కు నినాదంతో ఏర్పాటైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో ప్రైవేటైజేషన్ ప్రచారం నుంచి స్టీల్‌ప్లాంట్ ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తోంది. కేంద్ర, రాష్ట్రాల సహకారంతో నేడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతోంది. నష్టాలతో తీవ్ర సంక్షోభంలో ఉన్న ప్లాంట్‌ను ఆదుకునేందుకు 17 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంది. మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో వేల కోట్ల ఆర్థిక సాయంతో అండగా నిలిచింది. విశాఖ ఉక్కును గట్టెక్కించేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు అందించింది. రూ.3 వేల కోట్ల వరకూ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కేవలం 17 నెలల్లో పరిశ్రమకు రూ.15 వేల కోట్ల మేర సాయం అందింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతర సంప్రదింపులతో ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకున్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా కేంద్ర ఉక్కు మంత్రితో పలు మార్లు భేటీ అయ్యి స్టీల్ ప్లాంట్ కు ఆర్థికంగా సహకారం అందించేలా చేశారు. స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించడానికి 2024లో రూ.500 కోట్ల ఈక్విటీని, వర్కింగ్ క్యాపిటల్ అడ్వాన్సుగా రూ.1140 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఆర్థిక చేయూతతో 2024 అక్టోబరులో రెండో బ్లాస్ట్ ఫర్నేస్ ప్రారంభం కావటంతో ఉత్పత్తి సామర్థ్య వినియోగం 67 శాతానికి పెరిగింది. ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు సంప్రదింపుల మేరకు మరో మారు రూ.9,800 కోట్ల ఈక్విటీని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. గతంలో తీసుకున్న రూ.1140 కోట్ల రుణాన్ని ప్రిఫరెన్స్ షేర్ క్యాపిటల్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ఈ ఏడాది అక్టోబరు నాటికి ప్లాంట్ సామర్థ్య వినియోగం 80 శాతానికి పెరిగింది. ప్రస్తుతం రోజుకు 16,322 టన్నుల హాట్ మెటల్‌ను వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి చేయగలుగుతోంది. 13 వేల మంది రెగ్యులర్, 15 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. రాజకీయ సంప్రదింపులతో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా కూటమి ప్రభుత్వం నిలువరించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రస్తుతం 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నడుస్తోంది. ఎంఎస్‌ఎంఈలు, స్థానిక పరిశ్రమలు, ఆటోమొబైల్ విడిభాగాల కంపెనీలకు స్టీల్ ప్లాంట్ ఉత్పత్తులను సరఫరా చేస్తున్నారు. నవరత్న కంపెనీ హోదాతో 2014-15లో రూ.12,958 కోట్ల నికర లాభాన్ని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆర్జించింది.

## పట్టించుకోని జగన్.. పట్టు వీడని చంద్రబాబు

ఆ తరువాత 2019-24 మధ్య విశాఖ స్టీల్‌ప్లాంట్ తీవ్ర నష్టాలను ఎదుర్కొంది. ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా నాడు ఒక్క బ్లాస్ట్ ఫర్నేస్ నిర్వహణకే పరిమితం అయింది. నష్టాల కారణంగా నాడు ఉత్పత్తి సామర్థ్యాన్ని బాగా కుదించాల్సి వచ్చింది. స్టీల్ ప్లాంట్ తీవ్ర నష్టాల్లో ఉన్నా గత వైసీపీ పాలకులు కనీసం స్పందించలేదు. పైపెచ్చు ప్లాంట్ భూములు అమ్మేందుకు ప్రయత్నించారు. స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేసి, రాష్ట్ర వాటాకు వచ్చే స్థలంలో రాజధాని పెడితే బావుంటుందనే కపట బుద్ధితో నాడు దాని మీద కన్నేసిన జగన్ రెడ్డి ఏ రోజూ ప్లాంట్‌ను కాపాడేందుకు ప్రయత్నించలేదు. 2024లో ఒక్క బ్లాస్ట్ ఫర్నేస్‌తోనే కర్మాగారం నడవాల్సిన దుస్థితికి వచ్చింది. అప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదు. ఉక్కు కార్మికుల గుండెల్లో భయం మొదలై నిరసనలు మొదలెట్టారు. తరువాత 2024లో చంద్రబాబు తిరిగి సీఎం అయ్యారు. 32 మంది అమరుల త్యాగంతో సాధించుకున్న 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అనే మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం సీఎం చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నించారు. తెల్లవారు జామున రెండున్నర గంటలకు దేశమంతా నిద్రలో ఉన్న వేళ దేశ రాజధానిలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామిని వెంటబెట్టుకొని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వద్దకు వెళ్లి, పరిస్థితిని అత్యవసరంగా సీఎం చంద్రబాబు నివేదించారు. అంతకు ముందు 1 గంటకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను చంద్రబాబు కలిశారు. ఆ అర్ధరాత్రి దాటాక చర్చలు ముగిసిన అనంతరం, తెల్లవారుజామున 3 గంటలకు ఆర్థిక శాఖ స్వయంగా ట్వీట్ చేసింది. ఆ సమావేశం ఫలితంగానే, విశాఖ ఉక్కును కాపాడేందుకు కేంద్రం కాపాడేందుకు రూ.10,300 కోట్ల ఈక్విటీ, రూ.1,140 కోట్ల రుణ సహాయంతో ముందుకు వచ్చింది.

## వాస్తవాలు దాచేసి విషప్రచారం

25 ఏళ్ల క్రితమే కేంద్రంలోని వాజ్ పేయి ప్రభుత్వం నుంచి దాదాపు రూ. 2800కోట్లు సాయం తీసుకొచ్చి నాడు సీఎం చంద్రబాబు విశాఖ స్టీల్‌ను ఆదుకున్నారు. అప్పుడూ.. ఇప్పుడూ స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కట్టుబడిన సీఎం చంద్రబాబు ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేశారు.తప్పుడు ప్రచారాలతో వాస్తవాలు దాచిపెట్టి... కూటమి ప్రభుత్వంపై రాజకీయ పార్టీలు విషం చిమ్ముతున్నాయి. కార్మిక సంఘాల, రాజకీయ పార్టీల పేరుతో విశాఖ స్టీల్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కూటమి పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్ బలోపేతమవుతోంది. ఇకపై మరింత ప్రగతి సాధిస్తుంది.

కేంద్ర, రాష్ట్రాల మద్దతు తాత్కాలిక ఊరట మాత్రమే. ఉక్కు కర్మాగారం మళ్లీ లాభాల బాట పట్టాలంటే, ఆ పోరాట స్ఫూర్తిని, సంకల్పాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రతి ఉద్యోగి కష్టపడాలి.గతంలో ఎప్పుడైతే ప్లాంట్ రేటెడ్ కెపాసిటీకి మించి పని చేసిందో, అప్పుడే లాభాలు గడించింది. కేంద్రం ఇచ్చిన నిధులతో వినియోగ సామర్థ్యాన్ని 80 శాతానికి పెంచగలిగారు. ఈ లక్ష్యాన్ని 100%కి చేరుకోవడానికి రాత్రింబవళ్లు శ్రమించడం అత్యవసరం. దీర్ఘకాలికంగా నిలబడాలంటే, ఖర్చుల నియంత్రణ తప్పనిసరి. ప్రభుత్వాలు వేల కోట్లు ఇచ్చినా, ఖర్చులపై కళ్లెం లేకపోతే, ఈ నిధులు పాత అప్పులు తీర్చడానికే, వడ్డీలకే సరిపోతాయి. ఏదైనా ఓ సంస్థ నిలబడాలంటే.. కష్ట పడాల్సింది ఉద్యోగులే. ఎవరి స్థాయిలో వారు తమ పనిని మనసు పెట్టి చేస్తే సంస్థ నిలబడుతుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా కార్మికులు, ఉద్యోగులు ఉద్యమం చేసినప్పుడు ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ ఇలా వేల కోట్ల ప్రజాధనాన్ని ఆ సంస్థలో పోసి కాపాడు కుంటూంటే.. ఉద్యోగులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే ఎవరూ మద్దతివ్వరు.

## రాష్ట్ర ప్రభుత్వ సహకారం

బొగ్గు సరఫరా సంక్షోభం తలెత్తినప్పుడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం.. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఇబ్బందులు రాకుండా గంగవరం పోర్టు నుంచి నిరంతర సరఫరా జరిగేలా చూసింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు బాధ్యత తీసుకుంది. స్టీల్ ప్లాంట్ రెండేళ్ల పాటు బకాయి పడిన రూ.2400 కోట్లను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో ఈక్విటీలుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పేరుకుపోయిన నీటి బిల్లులు రెండు సంవత్సరాల పాటు వాయిదా వేసింది.

రాష్ట్ర ప్రాజెక్టులన్నింటికీ విశాఖ ఉక్కును తీసుకోవడానికి ముందుకు వచ్చింది. రూ.200 కోట్లకు పైగా విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తోంది. నీటి ఛార్జీలు చెల్లించకపోయినా ఉత్పత్తికి ఇబ్బంది రాకుండా జీవీఎంసీ నీటి సరఫరా చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రతి అంశంలో స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు తీసుకుంది.

# నవ్యాంధ్రకు నూతన శకం ఆరంభం

- సీఐఐ సదస్సుతో శ్రీకారం
- ఫలించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి
- భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషీ
- అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యం, అన్ని ప్రాంతాలకూ సమానంగా పెట్టుబడులు
- వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): విశాఖలో విజయవంతంగా ముగిసిన సీఐఐ భాగస్వామ్య సదస్సును ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మక కృషికి ఈ సదస్సు ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ప్రధాన కంపెనీలు కూడా, కొత్త ప్రభుత్వంలోని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున పెట్టుబడులు రావడం, 613 ఒప్పందాల ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన అవకాశాలు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చాటుతున్నాయన్నారు. సదస్సు మొదలుకాకముందే రూ.3.65 లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు రావడం, 35 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్రంపై పెరుగుతున్న నమ్మకాన్ని చాటుతోందన్నారు.సదస్సు తొలి రోజునే రూ.8.26 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు నమోదవడం సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ పట్టాలెక్కిందనేందుకు నిదర్శనమన్నారు. పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో సమానంగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. పవర్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్‌టైల్స్ రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాంధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ప్రతి జిల్లాకు ప్రాధాన్యం, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు.. ఇవే నిజమైన వికేంద్రీకరణ లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. సదస్సు విశాఖలో జరిగినా పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రాన్ని కవర్ చేశాయి. ఈ పెట్టుబడుల సునామీతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ భారతదేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# జగన్‌కు ఒక్కఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం

- లబ్ధిదారులకు ఇవ్వాల్సిన టిడ్కో ఇళ్లనూ పాడుబెట్టారు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణం
- మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ
- అద్దంకిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు



అద్దంకి (చైతన్యరథం): అభివృద్ధి చేస్తారని నమ్మిన ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే, జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మిగిల్చారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణతో కలిసి బాపట్ల జిల్లా అద్దంకిలో సోమవారం నాడు మంత్రి గొట్టిపాటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ద్వారకానగర్ లో రూ.4.60 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం అద్దంకి టౌన్ మొండితోక పాలెంలో రూ.7.25 కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్లను, డ్రైనేజీ కాలువలను మంత్రులు ప్రారంభించారు. అదే విధంగా అద్దంకి టౌన్‌లోని పసుమర్తి పాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. అద్దంకి జూనియర్ కళాశాలలో రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత అదే కళాశాలకు చెందిన సుమారు 230 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నెడ్ క్యాప్, అసిస్ట్ సేవా సంస్థ సహకారంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి కుమార్ అందించారు.

అభివృద్ధి కార్యక్రమాల అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని ధ్వజమెత్తారు. పేదలకు అందించాల్సిన టిడ్కో ఇళ్లపైనా పగబట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పూర్తయి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన వేలాది టిడ్కో ఇళ్లను కూడా వారికి అందించకుండా నాశనం చేశాడని విమర్శించారు. వీటిని పునరుద్ధరించే విషయాన్ని మున్సిపల్ మంత్రి నారాయణ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వ దెబ్బతో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పుడు ప్రజల మంచిని కోరే కూటమి ప్రభుత్వం వచ్చిందని చెప్పారు.

**అద్దంకి అభివృద్ధికి మంత్రి నారాయణ బాసట...**

అద్దంకి అభివృద్ధికి మున్సిపల్ మంత్రి నారాయణ అన్ని విధాలా సహకరిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, నిర్మాణానికి కోట్లాది రూపాయిల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించడంలో పూర్తి సహకారం అందించినట్లు స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. స్వయంగా స్కూల్స్ ఉన్న మంత్రి నారాయణ, ప్రభుత్వ పాఠశాలలను దత్తతకు తీసుకుని వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం గొప్ప విషయం అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో అద్దంకిలో విద్యుత్ కష్టాలు, లో ఓల్టేజ్ సమస్యలు తీరతాయన్నారు. అద్దంకి పరిధిలోనే సుమారు 1800 కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 60 మంది విద్యార్థులకు పది రోజుల్లో ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్యలు లేకుండా నూతన బైపాస్ నిర్మాణానికి రూ.18 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. అదే విధంగా చెరువుకట్ట అభివృద్ధి చేస్తామని చెప్పారు. చెరువుకట్ట నిర్వాసితులకు ఒక్కొక్కరికీ రెండు సెంట్ల స్థలానికి సంబంధించిన పట్టాలు అందించడమే కాకుండా ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల నిధులు ఇస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**అద్దంకి తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.110 కోట్లు: మంత్రి నారాయణ**

అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి అమృత్ పథకం కింద రూ.110 కోట్లు నిధులు మంజూరు చేస్తామని మున్సిపల్ మంత్రి నారాయణ ప్రకటించారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షిత తాగునీరు అందిస్తామని తెలిపారు. అదే విధంగా అద్దంకి చెరువు అభివృద్ధికి కూడా రూ.6 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బైపాస్ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్త కుప్పల్ని తొలగించామని, మిగిలిన చెత్తను త్వరలోనే తొలగిస్తామని ప్రకటించారు. పేద ప్రజల కలల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రతిదీ రాజకీయం చేయడం సిగ్గుచేటు

**- మంత్రి నారాయణ మండిపాటు**




నెల్లూరు (చైతన్యరథం): ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సబబు కాదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హితువు పలికారు. నెల్లూరులో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. నెల్లూరు చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్ వద్ద అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయన్నారు. అయితే దాన్నికూడా రాజకీయం చేయటం సిగ్గుచేటని తెలిపారు. చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్ వద్ద బ్రిడ్జి నిర్మాణంపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మూడు నెలల్లో టెండర్లు పిలుస్తామని స్పష్టం చేశారు. పనులు ప్రారంభించిన తర్వాత ఏడాదిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. కొందరు ఈ విషయమై రాద్ధాంతం చేసేందుకు ధర్నాలు చేస్తున్నారని, ఇది నిజంగా సిగ్గుపడాల్సిన విషయం అని ఆగ్రహవ వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తూ.. అవాకులు చవాకులు పేలడం మంచి పద్ధతి కాదని ప్రతిపక్షాలకు మంత్రి నారాయణ హితవు పలికారు.

చైతన్యరథం

# సతీష్ హత్య కేసులో దోషులను వదిలేది లేదు

## వైసీపీ నేతల హస్తంపై అనుమానాలు - ఆత్మహత్యగా చిత్రీకరించడం సిగ్గుచేటు: గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి (చైతన్యరథం): తిరుమల ఏడుకొండల వారిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు మత సామరస్యానికి ప్రతీకగా భావించి పూజిస్తారని గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తమ కష్టాలు తీరుతాయని స్వామి ఆశీస్సులు లభిస్తాయని నమ్మి భక్తులు కోట్లాది రూపాయల కానుకలను సమర్పిస్తారు. ఈ కానుకలు హిందూ ధర్మ వ్యాప్తికి, పేదల సంక్షేమానికి ఉపయోగపడతాయని అందరూ భావిస్తారు. కానీ ఈ పవిత్ర క్షేత్రంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కుట్రలు, దోపిడీ ప్రయత్నాలు భక్తులను తీవ్ర మనస్తాపా నికి గురిచేశాయని పేర్కొన్నారు. గత పాలకుల నీచమైన పద్ధతు లపై బాధ కలిగిందని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీటీడీలోని పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆశ్చర్యకరంగా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై 2023, ఏప్రిల్ 29 రాత్రి 11 గంటలకు నాటి విజిలెన్స్ అధికారి సతీష్‌కుమార్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 19/2023 కింద సెక్షన్లు 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు అయినట్లు తెలిపారు. వందల కోట్ల చోరీ కేసు విషయంలో చిన్న దొంగతనాలకు కూడా పెద్ద సెక్షన్లు వేసే ప్రభుత్వం, ఈ భారీ కేసులో తగిన సెక్షన్లు నమోదు చేయకుండా వ్యవహరించడం కేసును దర్యాప్తు చేసిన తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ చర్యగా కాకుండా, దోపిడీ ముఠా పనిగా ఉందని ప్రశ్నించారు. సాధారణంగా చిన్న కేసుల్లో కూడా ఛార్జిషీట్ దాఖలు చేయడానికి నెలలు సమయం తీసుకునే పోలీస్ శాఖ, ఈ వంద కోట్ల ఫారిన్ కరెన్సీ చోరీ కేసులో కేవలం నెల రోజుల్లోనే (ఏప్రిల్ 29న కేసు ఫైల్ అయితే, మే 31న) తిరుపతి రెండో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ వేయడాన్ని ప్రశ్నించారు. ఇంత వేగంగా ఛార్జిషీట్ వేయడానికి ఎవరి ఆదేశాలు ఉన్నాయో ఆలోచించాలని కోరారు. అంతేకాకుం డా 2023 జూన్ 1న ఫిర్యాది సతీష్‌కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టుకు వెళ్లి ఈ కేసును రాజీ పడుతున్నామని జాయింట్ మెమో ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలకు, కానుకలకు సంబంధించిన కేసును రాజీ చేసుకోవడానికి సతీష్ కుమార్ లేదా వైసీపీ నాయకు లు ఎవరు అని మీరు ప్రశ్నించారు. ఈ రాజీలో భాగంగా నింది తుడు రవికుమార్ రూ.14.5 కోట్లు విలువ చేసే ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లుగా చూపించి రూ.100 కోట్ల దోపిడీని మాఫీ చేయడానికి ప్రయత్నించారు. దీని వెనుక ఉన్న తతంగాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. విజిలెన్స్ రిపోర్టులు కూడా ఉన్నత అధికారుల ఒత్తిడితోనే సతీష్‌కుమార్ రాజీ చేసుకున్నారని చెబుతు న్నట్లు తెలిపారు.

### ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నారు

ఈ కేసులో నిందితుడిపై సాక్ష్యం చెప్పడానికి, విచారణకు సహకరించడానికి వస్తున్న క్రమంలో విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ దారుణంగా మరణించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు.



గతంలో వివేకా కేసులో జరిగినట్లుగానే ఈ మరణాన్ని కూడా గుండెపోటు, ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారని ఇది కూడా వాస్తవమేనని అన్నారు. సతీష్‌కుమార్ సోదరుడు ఇది హత్యే అని ప్రకటన ఇచ్చినా వైసీపీ నాయకులు, భూమన కరుణాకర్‌రెడ్డి పోలీసుల కంటే ముందే ఇది ఆత్మ హత్య అని ప్రకటించడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయం లో అంత ఉత్సాహం ఎందుకు చూపిస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. నాటి టీటీడీ చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఈ విధంగా మాట్లాడటం, ఆయన చైర్మన్ అయిన నెలరోజుల్లోనే ఈ రాజీ వ్యవహారాలు జరగడంపై లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును వందల కోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన కేసుగా పరిగణించి లోతుగా దర్యాప్తు జరిపి, దోషులను ప్రజల ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. రాజీ చేసుకున్న తీరు ఛార్జిషీట్ దాఖలు చేసిన విధానంపై విచారణ జరగాలని కోరారు. గతంలో పరిటాల హత్య కేసులోనూ, వివేకా హత్య కేసులోనూ సాక్షులు చనిపోయారని ఇప్పుడు పరకామణి కేసులో కూడా సాక్షులు చనిపోతారేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వివేకా హత్య కేసు లో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైసీపీ నేతలు ఇప్పుడు ఈ కేసులో సీబీఐ దర్యాప్తును కోరడం వెనుక కారణాలు ఏమిటని, వాస్తవాలు బయటకు రాకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పకుండా ఈ దోషులందరినీ బయటపెడుతుందని తెలిపారు. నెయ్యి వ్యవహారం, పరకామణి వ్యవహారం వంటి అనేక విషయాలను చూస్తే గత ప్రభుత్వంలోని వారికి తిరుమల పట్ల నమ్మకం, గౌరవం, భక్తిభావాలు ఉన్నాయా లేదా అనే సందేహం కలుగుతుందన్నారు. మనం ఎవరమైనా సరే, ఎన్ని పాపాలు చేసినా దేవుడి దగ్గరికి వెళ్లి చెప్పుకుంటే మనశ్శాంతి లభిస్తుందని భావిస్తాం. అటువంటి పుణ్యక్షేత్రాన్ని ఈ విధంగా వాడుకుంటారని ఎవరూ ఊహించలేదని పేర్కొన్నారు. వారికి టీటీడీ మీద భక్తిభావం లేకపోవడం కూడా ఇటువంటి దారుణా లకు ఒక కారణన్నారు. ఈ కేసులో దోషులు ఎంతటి వారైనా సరే వారిని వదలకుండా ప్రభుత్వం చట్టబద్ధంగా చర్యలు తీసుకుం టుందని తెలిపారు.




# మామిడి రైతులకు మద్దతు ధర కల్పిస్తాం

**- పరిశ్రమల్లో వసతుల కల్పనకు కృషి చేస్తాం**
**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

చిత్తూరు (చైతన్యరథం): పట్టణంలోనే కలెక్టరేట్ సభా ప్రాంగ ణంలో సోమవారం ఉదయం రైతు సంఘం నాయకులు, మామిడి పండ్ల పరిశ్రమ యజమానులు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌తో జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మామిడి పండ్ల రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. అలగే మామిడి కాయలు పరిశ్రమలకు తెచ్చే రైతుల కోసం పరిశ్రమలలో రోడ్లు వీధిలైట్లు, కనీస వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు.

# ఉమ్రా యాత్రలో విషాదం దురదృష్టకరం

**న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్**



అమరావతి (చైతన్యరథం): సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటనపై న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పవిత్ర ఉమ్రా యాత్రలో భాగంగా సౌది అరేబియాలోని మక్కా నగరం నుంచి యాత్రికులతో బయలుదేరిన బస్సు, మదీనా నగరానికి 30 కి.మీ దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడం వల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటనలో హైదరాబాద్‌తో పాటు, తెలంగాణ జిల్లాలకు చెందిన వారు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# వైద్యుల పనితీరుపై నివేదిక ఇవ్వాలి

- **ప్రతిరోజూ ఎన్ని ఓపీలు చూస్తున్నారో తెలపాలి**
- **ఎంతమందికి చికిత్స చేస్తున్నారో వెల్లడించాలి**
- **నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు ఉండాలి**
- **బాగా పనిచేసే వారిని ప్రోత్సహించే విధానం తేవాలి**
- **వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు**
- **అసుపత్రుల పనితీరుపై సచివాలయంలో సుదీర్ఘ సమీక్ష**



అమరావతి(చైతన్యరథం): వైద్యులు ప్రతిరోజూ ఎంతమంది రోగులకు వైద్యం అందిస్తున్నారో పరిశీలించి మదింపు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను అదేశించారు. రోగులకు సేవలు అందించడంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించే వైద్యులు, ఇతర పారా మెడికల్ సిబ్బం ది విషయంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో వెనుకాడవద్దని స్పష్టంచేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలపాటు ప్రభుత్వాసుపత్రులు, వైద్యుల పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అసుపత్రుల్లో వైద్యులు ఉండడంలేదని తన దృష్టికి నిత్యం వస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ పరిస్థితులు బోధనాసుపత్రులు, జిల్లా, సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఉన్నాయన్నారు. ఇలాగైతే రోగులకు మెరుగైన వైద్య సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించారు. వైద్యులు ప్రతిరోజూ విధుల నిర్వహణలో భాగంగా ఎంతమంది రోగులను ఓపీ చూస్తున్నారో గమనించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో స్ఫూర్తిగా నిలిచే వైద్యులు, ఇతర సిబ్బందిని నెలవారీగా గుర్తించి ప్రోత్సహించాలన్నారు. ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ఆర్‌యస్) విధానం అమలు చేస్తుండగా కొం దరు తప్పుడు పద్ధతులు అనుసరించి విధులకు దూరంగా ఉంటు న్నారన్నారు. సంజాయిషీ నోటీసులు జారీ చేస్తున్నా ఇంకా మార్పు కనిపించడంలేదన్నారు. బాగా పనిచేసే వారిని గుర్తిస్తూ, పని చేయ ని వారిపై చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు.

### బోధనాసుపత్రుల్లో అడ్మినిస్ట్రేటర్ల పనితీరుపై అసంతృప్తి

భోధనాసుపత్రుల్లో పనిచేసే అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తి కరంగా లేదని వెల్లడించారు. ఆసుపత్రుల్లోనే ఉండి రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన వీరి విధుల నిర్వహణ సక్రమంగా లేదన్నారు. వీరి రోజువారి పనితీరును కూడా పరిశీలించాలని ఆదేశించారు. ప్రస్తుతం వైద్యులుగా పనిచేస్తూ ఆసుపత్రుల్లో అడ్మినిస్ట్రేషన్ కోర్సులు చేసిన వారెంత మంది ఉన్నారని అధికారులను అడిగారు. బోధనాసుపత్రులు సూపరింటెండెంట్లు ఇతర కీలక హోదాల్లో ఉన్న జాబ్ చార్ట్‌ను కూడా పరిశీలించాలని సూచించారు.

### ఐపీ కోసం చేరే వారికి ఓపీ కింద నమోదు ఎందుకు?

అసుపత్రుల్లో ఇన్ పేషెంట్ కింద చేరే వారు ఓపీ కింద కూడా పేర్లు నమోదు చేసుకోవడం ఎందుకు సమయం వృథా కాదా? అని ప్రశ్నించారు. దీనిపై పరిశీలన జరిపి సరైన నిర్ణయాన్ని తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అభా ఐడీల ద్వారా రోగులకు చికిత్స జరిగేలా చూడాలని పేర్కొన్నారు. దీనివల్ల వైద్య సేవల తీరుపై మరింత స్పష్టత వస్తుందన్నారు.

### క్యాన్సర్ చికిత్స వివరాలు రిజిస్ట్రీలో నమోదు కావాలి

క్యాన్సర్ వ్యాధులకు అందించే చికిత్స వివరాలు సైతం ప్రైవేటు ఆసుప త్రులు నోటిఫైబుల్ రిజిస్ట్రీ ద్వారా వెల్లడించాలని సూచిం చారు. అయితే ఇది ఆచరణలో జరగడం లేదన్నారు. ఈ విష యంలోనూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్‌బాబు, వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.యస్.గిరీశా, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈవో దిశేష్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో తిరుమలేశ్వరరావుకు శ్రద్ధాంజలి

మంగళగిరి (చైతన్యరథం): ఏపీ నగరాల కార్పొరేషన్ చైర్మన్ తిరుమలేశ్వరరావు మృతిచెందిన సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి కొలుసు పార్థసారథి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు పుష్పాంజలి అర్పించి ఆయనకు గౌరవప్రదంగా ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా తిరుమలేశ్వరరావు ప్రజలకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని రాష్ట్ర అభివృద్ధికి ఆయ న చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# చంద్రబాబు, లోకేష్ విజన్‌తోనే ఏపీకి పెట్టుబడులు

- అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు
- ఓర్వలేక వైసీపీ నేతల విషప్రచారం
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



మంగళగిరి (చైతన్యరథం): విశాఖ సీఐఐ సమ్మిట్ దిగ్విజయం గా సాగి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో వైసీపీ నాయకులకు మింగుడు పడటం లేదని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వ హించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో 17 నెలల్లో 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖ సమ్మిట్‌లో ఏకంగా 13.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దాదాపు 16 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం సమ్మిట్ నిర్వహించింది. దీనికి హర్షించాల్సింది పోయి వైసీపీ దొంగల ముఠా, చంచల గూడ జైలు పార్టీ ఓర్వ లేకపోతుంది. సాక్షి పాంప్లెట్‌లో విష ప్రచారం చేస్తుంది. 2014 - 19 మధ్య 5.5 లక్షల ఉద్యోగాలు ప్రత్యక్షంగా కల్పించారు. పరోక్షంగా మరో 5 లక్షల ఉద్యో గాలు వచ్చాయని అప్పటి మంత్రి గౌతమ్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. అందులో భాగంగానే లులూ, ఫ్రాం క్లిన్ టెంపు ల్టన్, అమర్ రాజా, జాకి, కియా వంటి పరిశ్రమలు రావడం జరిగింది. 2019–24 మధ్య పరిశ్రమలన్నింటిని జగన్ వెళ్లగొట్టాడు. పరిశ్రమలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో జగన్ విఫలమయ్యాడు. వారిని వేధించి కక్ష రాజకీయాలకు రాష్ట్ర యువత భవిష్యత్‌ను దెబ్బకొట్టాడు. పరిశ్రమలకు కావాల్సి న అన్ని వసతులను సీఎం చంద్రబాబు కల్పించడంతో ఏపీకి పెట్టబడులు వస్తున్నాయి. పరిశ్రమలకు కావాల్సిన నీటి వసతి, ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యం వంటి అనేక సౌకర్యాల ను కల్పిస్తామని వారికి భరోసా కల్పించడంతోనే నేడు రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పెట్టుబడుల కోసం తిరగని దేశం లేదు. ప్రపంచ దిగ్గజ పరిశ్రమలను ఏపీకి తీసుకురావడంలో వారు కఠోరంగా శ్రమించారు. జగన్ హయాంలో మాదిరి పరిస్థితి ఉండదని పారిశ్రామిక వేత్తలకు హామీ ఇవ్వడంతోనే చంద్రబాబు, లోకేష్ లను నమ్మి మాత్రమే ఏపీకి పరిశ్రమలు వచ్చాయి. గతంలో ఏడు విమానాశ్రయాలు ఉంటే మరో ఏడు నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. గతంలో 4 పోర్టులు ఉంటే... నేడు మరో నాలుగు మచిలీపట్నం, రామాయ పట్నం, కాకినాడ, శ్రీకాకుళంలో పోర్టులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. విశాఖ రైల్వే జోన్‌కు రూ.10 వేల కోట్లు కేంద్రం నుంచి సాధించారు. రహదారుల అభివృద్ధికి రూ.70 వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. పోలవరం పూర్తయితే 20 టీఎంసీల నీరు పరిశ్రమలకు అందించవచ్చు. వాటి నిర్మా ణం ఎంటి ప్రాజెక్టుల పురోగతిని క్లియర్‌గా వివరించడంతో రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చారు. గూగుల్ డేటా సెంటర్ ఏపీకి తీసుకురావడంలో మంత్రి లోకేష్ విశేషంగా కృషి చేశారు. విశాఖను ఐటీ సీటీగా డేటా సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

**పరిశ్రమల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు**

వైసీపీ హయాంలో ఉద్యోగాలు లేవు. అన్ని నిరుద్యోగుల ఆత్మహత్యలే. 4100 మంది నిరుద్యోగులను జగన్ బలితీసుకు న్నాడు. యువతను డ్రగ్స్, గంజాయిలకు బానిసలు చేసి యువ త భవిష్యత్‌ను నాశనం చేశాడు. వైసీపీ హయాంలో కదిరిలో గొడ్డలి పరిశ్రమ, పులివెందులలో బాంబుల పరిశ్రమలు పెట్టారు . కియా ప్రతినిధులను వైసీపీ నేతలు బెదిరించడంతో 19 కియా అనుబంధ సంస్థలు వెనుదిరిగాయి. వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రలో లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ కంపెనీలను వెళ్లగొడితే నేడు అదే ఉత్తరాంధ్రకి గూగుల్‌తో పాటు అనేక ఐటీ కంపెనీలను వేల కోట్ల పెట్టుబడులు లోకేష్ తీసుకొచ్చారు. వైసీపీ హయాం లో రాయలసీమలో అమర్ రాజా, కియా అనుబంధ సంస్థలను వేధించి తరిమేస్తే... నేడు అదే రాయలసీమలో సోలార్ ప్లాంట్, డ్రోన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌తో పాటు రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారు. కోడిగుడ్డు అమర్నాథ్ పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. వైసీపీ హయాంలో చేపల మార్కెట్లు, అప్పడాల పరిశ్రమలను తీసుకొచ్చారు. నేడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో భారీగా పెట్టబడులు వచ్చా యి. ఒక్క అమరావతిలో రూ.48 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. నాడు అమరావతిలో క్యాపిటల్ స్టార్టప్ కోసం సింగపూర్ ప్రతినిధులు వస్తే... జగన్ పోలీసులను సింగపూర్ పంపించి ఆంధ్రకు వస్తే అరెస్టు చేస్తామంటూ వారిని బెదిరించారు. నేడు అదే అమరావతిలో క్వాంటం వ్యాలీతో పాటు వేలకోట్ల పెట్టుబడులు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కింది. అన్నింటికి మించి స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యన భ్యసించిన నారా లోకేష్.. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే ఏం కావాలి సంపూర్ణ అవగాహన రీసెర్చ్, ఫ్యూచర్ తాట్ ప్రాసెస్, ఎనాలసిస్ వల్లే పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. రాష్ట్రం కోసం ఇంతలా శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు సెల్యూట్. అన్ని జిల్లాల సమాన అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ విశాఖ సీఐఐ సమ్మిట్ లో అదే స్పష్టమైంది. దాదాపు 12 రంగాల్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 613 ఎంఓయూలతో 16 లక్షల ఉద్యో గాల కల్పనకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేశారు. కర్నూలులో డ్రోన్ సిటీ, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో స్పేస్ సిటీల ఏర్పాటుతో వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి చెందిన దాదాపు 60 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి. గూగుల్ డేటా సెంటర్, ఇతర ఐటీ కంపెనీల ద్వారా ఉత్తరాంధ్ర యువతకు భారీగా ఉద్యోగా లు రాబోతున్నాయి. ఇలా అన్ని ప్రాంతాల ప్రజలకు సంక్షేమం అందిస్తూనే పరిశ్రమల ఏర్పాటుతో అన్ని జిల్లాల్లో సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. చంద్రబా బు, లోకేష్ కఠోర శ్రమ, పట్టుదల కారణంగానే ఏపీకి అనేక ప్రపంచ దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి వచ్చాయి. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## హాస్టళ్ల వార్డెన్లు పనితీరు మార్చుకోవాలి

- రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



అమరావతి(చైతన్యరథం): సంక్షేమ హాస్టళ్లలో వరుస సంఘ టనలు ఎందుకు జరుగుతుంటే వార్డెన్లు ఏం చేస్తున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికా రుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అసలు సంక్షేమ హాస్టళ్ల లో ఏం జరుగుతోంది అంటూ ప్రశ్నించారు. వరుస సంఘటన లు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరి శుభ్రత, శు చికరమైన భోజనం, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించా రు. హాస్టళ్లలో ప్రతిరోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నా రు. నీటి పరీక్షలకు ప్రతి చోటా సదుపాయాలు ఉంటే ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు. హాస్టళ్ల పనితీరు ఇలాగే ఉంటే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. హాస్టళ్ల పనితీరు మెరుగు పడాలని, స్వచ్ఛాంధ్ర నిధులతో అన్ని హాస్టళ్లలో ఎక్కడా కూడా మరుగు దొడ్లు, బాత్‌రూముల కొరత అనేదే లేకుండా చూడాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని సూచించారు.

***డేటా లేక్ పూర్తికావడంపై సంతృప్తి***

ఆర్టీజీఎస్‌లో నిర్ణీత గడువులోపే డేటా లేక్ పనులు పూర్తి చేయడంపై విజయానంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల బహుళ ప్రయోజనాలుంటాయని, శాఖల పనితీరు మరింత సులభతరమవుతుందన్నారు. పీపుల్స్ పర్‌సెప్షన్‌పై ఆయన సమీ క్షించారు. సంతృప్తి శాతం ఓవరాల్‌గా బాగానే కొన్ని శాఖలు ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరముందన్నారు. ఏఏ జిల్లా ల్లో ఆయా శాఖలకు సంబంధించి ఏఏ అంశాల్లో సంతృప్తి శాతం తక్కువ ఉందో చూసి, దానికి గల కారణాలను విశ్లేషిం చి సంతృప్తి శాతం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సమావేశం లో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సెక్రటరీ మాలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి వెల్లువలా పెట్టుబడులు

- సీఎం చంద్రబాబు కృషి, లోకేష్ కష్టానికి ఫలితం
- పరిశ్రమలతో మారనున్న ఏపీ రూపురేఖలు
- ఎంపీ కేశినేని, ఎమ్మెల్యేలు గద్దె, తాతయ్య



విజయవాడ (చైతన్యరథం): సీఐఐ సదస్సులో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా రావడం చంద్రబాబు, లోకేష్ కృషికి నిదర్శనమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. సీఐఐ సమ్మిట్ విజయవంతంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గురునానక్ కాలనీలోని తన కార్యాలయంలో సోమవారం ఎమ్మె ల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్నతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని మాట్లాడుతూ వైజాగ్ సీఐఐ సమ్మిట్‌లో ఏపీకి 613 ఒప్పందాల ద్వారా సుమారు రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు రాబోతున్నా యన్నారు. రాబోయే ఈ పరిశ్రమల ద్వారా రాష్ట్రంలో యువతకు 16,13,188 ఉద్యోగావకాశాలు రానున్నాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితో ఏపీ రూపురేఖలు మారనున్నాయన్నారు. రాష్ట్రంలో విశాఖ పట్టణం, రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో రకరకాల పరిశ్రమలు రాబోతున్నాయని, రాయలసీమకు ఏరో స్పెస్, డ్రోన్ పరిశ్రమ, రెన్యూబుల్ ఎనర్జీలతో పాటు అనేక ఉత్పత్తి రంగాలు రాబోతున్నట్లు తెలియజేశారు. కోస్తాలో ఆక్వా, విద్య, వైద్యం, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఎన్నో పరిశ్రమలు రానున్నయన్నారు. విశాఖ పట్టణంలో చూస్తే ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్‌కి సంబంధించి పరిశ్రమలు, డేటా సెంటర్స్ వీటితో పాటు ఐటి పరిశ్రమలు రానున్నట్లు తెలిపారు. పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా రావడం ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్దతకు నిదర్శనమన్నారు. సీఐఐ సమ్మిట్ -2025 ద్వారా వచ్చిన పెట్టుబడులు చూసి రాష్ట్రంలో యువతకు ఒక నూతన ఉత్తేజం వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో జగన్ పాలన ఆరాచక పాలనగా సాగితే.. చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు గూగుల్ తెచ్చింది తామే అంటూ సిగ్గు లేకుండా మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకులకు అబద్ధాలు ఆడటం ఒక అలవాటుగా మారిందన్నారు.

**అభివృద్ధికి కేరాఫ్ సీఎం చంద్రబాబు: ఎమ్మెల్యే గద్దె**

హైదరాబాద్‌లో సైబరాబాద్ సృష్టించిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రశంసించారు. హైటెక్ సిటీతో హైదరాబాద్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని. హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కేరాఫ్ అడస్‌గా నిలిచారన్నారు. సీఐఐ సదస్సు విజయవంతం కావటంతో ప్రపంచం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్న ట్లు తెలిపారు.

**అంచనాలకు మించి పెట్టుబడులు: ఎమ్మెల్యే తాతయ్య**

ఎన్డీయే కూటమి ప్రభుత్వం అంచనాలకు మించి సీఐఐ సమ్మిట్ -2025లో పెట్టుబడులు రావటానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి ఉందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. సీఐఐ సదస్సు కంటే ముందు మంత్రి నారా లోకేష్ విదేశాలకు వెళ్లి పారిశ్రామి కవేత్తలతో మాట్లాడి ఒక నమ్మకం కలిగించారు. జగ్గయ్యపేట నియోజక వర్గంలోని జయంతిపురంలో 500 ఎకరాల ఏపీఐఐసీ స్థలంలో, వేద్రాదిలోని 700 ఎకరాల ప్రభుత్వ భూముల్లో డిఫెన్స్ క్లస్టర్ రానుందని, ఈ పరిశ్రమ రావటానికి ఎంపీ కేశినేని శివనాథ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఢిపెన్స్ క్లస్టర్ రాబోయే ప్రాంతాలను డీఆర్‌డీవో అధికా రులు కూడా పరిశీలించినట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో విజయ వాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు, టీడీపీ నాయకులు మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

చైతన్యరథం

# ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు

- 5 వేల మందికిపైగా యువతకు ఉద్యోగావకాశాలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



కొండపి (చైతన్యరథం): విశాఖ సీఐఐ సదస్సుతో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు, 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సోమవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగిన సీఐఐ సదస్సు ద్వారా 614 ఎంవోయూలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు,16 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయి. అందులో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులతో 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పెద్ద మొత్తంలో పెట్టుబ డులు తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు. చంద్రబాబు విజనరీ నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఎన్నికల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం..కానీ 20 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక వైసీపీ నేతలు కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## సౌదీ మృతుల కుటుంబాలకు మంత్రి సంతాపం

*అమరావతి(చైతన్యరథం): సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమా దంలో 42 మంది చనిపోవడంపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో హైదరాబాద్ వాసులు మరణించడం అత్యంత దురదృష్టకరమన్నారు. మక్కా నుంచి మదీ నా వెళుతున్న క్రమంలో ప్రమాదం జరగడం తీవ్ర ఆవేదనను కలి గించిందని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.*



# వైసీపీ మైనార్టీ నేత భూ కబ్జా యత్నం

- ప్రజావినతుల్లో బాధితురాలి ఫిర్యాదు
- అడిగితే భూమి తమదేనంటూ దౌర్జన్యం
- న్యాయం చేయాలని వేడుకోలు
- అర్జీలు స్వీకరించిన మంత్రి పార్థసారథి





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావేదికలో మంత్రి కొలుసు పార్థసారథి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ అర్జీలు స్వీకరించారు. భూకబ్జాలు, సమస్యలపై ఎక్కువగా వినతిపత్రాలు అందజేశారు. అనంతపురాని కి చెందిన జి.లక్ష్మి వైసీపీ మైనార్టీ నేత భూ కబ్జా యత్నంపై ఫిర్యాదు చేశారు. సుమారు 25 ఏళ్లుగా అనంతపురంలో కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నాం. అప్పటి తహసీల్దార్ సర్వే నెం.1966-2 ప్లాన్ నెం.18 నివాసం కోసం 11/4 సెంట్ల స్థలం డిఫారం పట్టా మంజూరు చేశారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం వల్ల అప్పట్లో ఇళ్లు నిర్మించుకోలేదు. కుటుంబ జీవనాధారం కోసం బెంగుళూరుకు వలస వెళ్లాం. 2000 సంవత్సరంలో తిరిగి అనంతపురం వచ్చాం. తన పేరు ఉన్న స్థలం తన పేరుపై ఉందో లేదో తెలుసుకోవడానికి ఆర్టీఐ ద్వారా తహసీ ల్దార్‌ను అడిగాను. సమాచార హక్కు చట్టం కింద ఎండార్స్‌మెంట్ ద్వారా తమకు నకలు ఇంటి పట్టా మంజూరు చేశారు. తమ స్థలంలో షెడ్డు నిర్మించుకుని అందులో జీవనం సాగించాలని నిర్ణ యించుకుని వెళ్లగా మాజీ రౌడీషీటర్ అయిన షేక్ జావీద్ తమ తన అనుచరులతో దాడి చేశాడు. ఆయన వైసీపీ నాయకుడిగా.. 37వ సచివాలయం కన్వీనర్‌గా కొనసాగుతూ.. ప్రస్తుతం నగర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శిగా ఉన్నాడు. 0.03 సెంట్ల స్థలం అనంతపురం రిజిస్ట్రార్ కార్యాలయంలో తన భార్య బి.మౌనిక పేరుతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్టర్ చేసిన పత్రాలు ఉన్నాయని, స్థలం అంతా తమదే అంటూ దౌర్జన్యం చేశాడు. అనంతపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్క రించాలని కోరారు.

### కొడుకు ఇబ్బందులు పెడుతున్నాడని తల్లి ఫిర్యాదు

తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబర్లు 450-1 (0.46 సెంట్లు), 450-9 (0.21 సెంట్లు)లో మొత్తం 0.67 సెంట్ల సొంత భూమి ఉంది. ఈ భూమిని తమ కుమార్తె సర్వేపల్లి వెంకటరమణమ్మ (భర్త వెంకట సురేష్)కు పసుపు కుంకుమ కింద మనస్ఫూర్తిగా రాసి ఇచ్చాను. కొడుకు కోటేశ్వరరావు ఎటువంటి చట్టపరమైన సంబంధం లేకపో యినా కూతురికి రాసిచ్చిన పొలంలోకి, అలాగే అల్లుడు కష్టపడి కొనుక్కున్న సొంత పొలంలోకి కూడా దౌర్జన్యంగా ప్రవేశించి ఇబ్బందులు పెడుతున్నారు. 30 ఏళ్ల క్రితం కష్టపడి కట్టుకున్న సొంత ఇంటిపై కూడా దౌర్జన్యానికి ప్రయత్నిస్తున్నాడు. తనకు తెలియకుండా దొంగ పద్ధతిలో పట్టా పాస్ పుస్తకం (నెం: 539) చేయించి తన పేరు మీద 7.03 సెంట్ల భూమిని అక్రమంగా నమోదు చేయించాడు. కొడుకు దౌర్జన్యాన్ని అడ్డుకోవాలని బాలా యపల్లి తహసీల్దార్, పోలీసులను ఆశ్రయించినా న్యాయం జర గలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరిం చాలని కోరారు.

### భూమి ఆక్రమణ యత్నం..దౌర్జన్యం

ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పొట్లూరి పద్మజ రాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.133లోని మొత్తం య.7.45 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. సరిహద్దు దారుల సమక్షంలో గతంలో ప్రభుత్వ అధికారులే ఈ భూమి తనదేనని ధృవీకరిం చారు. కానీ గత 15 ఏళ్లుగా 2.20 సెంట్ల భూమిని గ్రామానికి చెందిన పొట్లూరి సత్యన్నారాయణ అన్యాయంగా ఆక్రమించుకున్నా డు. గతంలో ఈ సమస్యపై ఫిర్యాదు చేయగా గత సంవత్సరం సెప్టెంబరులో సర్వే నిర్వహించి భూమి తమదేనని అధికారికంగా ప్రకటించారు. అయినప్పటికీ ఇటీవల ఈ నెల 4వ తేదీన ఆక్రమ ణదారులు మళ్లీ భూమిలోకి వచ్చి పనులు ఆపేశారు. ఈ నెల 7వ తేదీన పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ రాత్రి సమయంలో పొలంలో అమర్చిన మోటారు పీకేసి తీసుకెళ్లడంతో పాటు పైప్ లైన్ కోసివేయడం, డీజిల్ దొంగతనం వంటి దాడులు చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### భూమి తగ్గించి నమోదు చేశారు

గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం వరగాని గ్రామానికి చెందిన మణికుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.358-1బీలో య.1.02 సెం ట్లు పొలం ఉంది. డ్రోన్ సర్వేలో తమకు 0.05 సెంట్లు తగ్గింది. ఈ భూమి తమ సరిహద్దుదారులకు ఎక్కించారు. దీనిపై పలు మార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### పొలానికి పట్టా పాసుపుస్తకం ఇప్పించండి

బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామా నికి చెందిన నతానియేలు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చిమటవారిపాలంలో రెవెన్యూ పరిధిలో సర్వే నెం.397లో య.2.50 భూమిని బాగు చేసుకుని సాగు చేసుకుంటున్నాను. ఈ పొలానికి సంబంధించి పట్టా ఇవ్వలేదు. ప్రస్తుతం జూటు పంట వేశాను. తమకు పట్టా ఇప్పించి భూమిపై హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

### భూమిలోకి పోకుండా అడ్డుకుంటున్నారు

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం చింతలగుంట గ్రామానికి చెందిన యశోదమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. చెంచుగుడి గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 216, 216/1, 216/6లలో ఉన్న మొత్తం 3 ఎకరాల 50 సెంట్లు భూమి ఉంది. పక్క ఊరివారైన బాలుపల్లె గ్రామానికి చెందిన ముకుంద రెడ్డి, అతని తమ్ముడు పురుషోత్తమం తమ కుటుంబా న్ని దుర్భాషలాడుతూ తిడుతూ భూమిలోకి రాకుండా అడ్డుకుం టున్నారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్క రించాలని కోరారు.

### భూమిని ఆన్‌లైన్ చేయాలి

కర్నూలు జిల్లా ఆదోని మండలం దొడ్డనకేరి గ్రామానికి చెందిన రామలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబరు 122లో య.1.50 సెంట్ల భూమిని తాము దాదాపు 45 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నాం. అనేకసార్లు దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఇంతవరకు పట్టా మంజూరు కాలేదు. పట్టా మంజూరు చేయించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని అభ్యర్థించారు. అలాగే మంత్రికి గ్రామా నికి సంబంధించిన సర్వే నెంబరు 180/15లో మొత్తం 0.50 సెంట్ల భూమికి తమకు గతంలో డి.పట్టా మంజూరు అయింది. అయితే ప్రస్తుతం ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులలో తన పేరు మీద 0.16 సెంట్లు మాత్రమే నమోదై ఉంది. మిగిలిన 0.34 సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఎండార్స్‌మెంట్‌లో భూమి తగ్గించి చూపారు

ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నందిగం వెంకటరత్నం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పోలసానపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే155లో మొత్తం 10 ఎకరాలు 03 సెంట్ల భూమి ఉంది. గ్రామ సర్వేయరు సర్వే నిర్వహించి తమ భూమి 10 ఎకరాలు 02 సెంట్లు ఉన్నట్లు తమకు అధికారిక సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. ఆన్‌లైన్ రికార్డుల్లో కేవలం 9 ఎకరాలు 91 సెంట్లే ఎక్కించారు దీని వల్ల మొత్తం 12 సెంట్ల భూమి రికార్డుల్లో తగ్గిపోయింది. అందులో 12 సెంట్లు నా భూమి ఉత్తర సరిహద్దుదారుడు చలసాని శ్రీనివా సరావు భూమిలో పడినట్లు ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. సరిహద్దు దారులు చలసాని శ్రీనివాసరావు, చలసాని దామోదరరావు వారి పత్రాలు పరిశీలించి తమకు రావాల్సిన మిగతా భూమిని ఆన్ లైన్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరాడు.

### దారిని మూసేసి అనధికార నిర్మాణాలు

ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పాపయిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నం.122లో కొందరు వ్యక్తులు అక్రమ కట్టడాలు నిర్మించి గ్రామ దారిని పూర్తిగా మూసివేశారు. ఎస్ఎస్ మాప్ ప్రకారం అక్కడ ప్రభుత్వ మార్గం ఉన్నప్పటికీ సర్వే రాళ్లు తొలగించి అనధికార నిర్మాణాలు చేస్తున్నారు. దీనివల్ల గ్రామస్థులకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావునా అక్రమ కట్టడాలు తొలగించి సర్వే రాళ్లు పునరుద్ధరించి, ప్రభుత్వ మార్గాన్ని తిరిగి అందుబాటులోకి తేవాలని కోరాడు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది



వజ్రపు కొత్తూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం వజ్రపు కొత్తూరు మండల కేంద్రంలో రూ.28 లక్షలతో నిర్మిస్తున్న అదనపు పీఏసీఎస్ భవనానికి ఆమె భూమి పూజ చేశారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు గుల్లలపాడు నుంచి పలాస వరకు నూతనంగా ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక ప్రగతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సురేష్, మాజీ అధ్యక్షుడు హేమబాబు చౌదరి, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీద్ అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం (చైతన్యరథం): నగరంలోని పురాతన జామియా మసీదు అభివృద్ధికి నూతన వక్ఫ్ బోర్డు కమిటీ కృషి చేయాలని.. అందుకు అవసరమైన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జామియా మసీద్ ప్రాంగణంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మసీదు పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించే పనులు తక్షణమే చేపడతామన్నారు. త్వరలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సహకారంతో సోలార్ ల్యాంపుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వక్ఫ్‌బోర్డు కమిటీ మత విశ్వాసాలను గౌరవించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలు మసీదుల ప్రతినిధులు, మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.




## అల్పపీడనం ఎఫెక్ట్... ఏపీలో రెండు రోజులపాటు వర్షాలు

**• నెల్లూరు, తిరుపతి జిల్లాలతో పాటు తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు వర్ష సూచన**

అమరావతి (చైతన్యరథం): నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో శనివారం ఏర్పడిన అల్పపీడనం మరింత చురుకుగా కదులుతుంది. దీని ప్రభావంతో నేటి నుంచి తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు పడనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మంగళవారం భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో నేడు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచనలు జారీ చేసింది. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు అవకాశముంది. ప్రకాశం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతాల్లో గంటకు 35 నుంచి 55కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వాయవ్య భారతం నుంచి వీస్తున్న గాలుల ప్రభావంతో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో నేడు, రేపు రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇక నవంబర్ 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. దీని ప్రభావంతో నవంబర్ 24 నుంచి 27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



**తెలంగాణలో వాతావరణం ఇలా..**

తెలంగాణలో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోతున్నాయి. కొన్ని చోట్ల 6 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో రాబోయే మూడు రోజులు 10 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, మెదక్, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, వరంగల్ జిల్లాలలో 6 నుండి 10 డిగ్రీల లోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. సిర్పూర్.. 7.4, శేరిలింగంపల్లి.. 10, రామచంద్రాపురం.. 11.4, రాజేంద్రనగర్.. 11.9, చందానగర్.. 12.5 చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి

## సౌదీలో రోడ్డు ప్రమాదం కలిచివేసింది : ఎమ్మెల్యే నసీర్ తీవ్ర దిగ్భ్రాంతి

గుంటూరు (చైతన్యరథం): సౌదీలో రోడ్డు ప్రమాద ఘటనపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ నసీర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పవిత్ర హజ్ యాత్రకు కుటుంబాలతో కలిసి సంతోషంగా బయలుదేరిన వారు మధ్యలోనే విగతజీవులుగా మారడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 45 మంది హైదరాబాద్ వాసులే కావడం, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలను విషాదంలో ముంచెత్తిందన్నారు. మృతుల్లో 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ లోని నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన 18 మంది మృత్యువాత పడ్డారని, ఇది తనను కుంగదీసిందని ఆవేదన చెందారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వంతోపాటు సౌదీ ప్రభుత్వం కూడా అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు. మృతి చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. తమ కుటుంబ సభ్యులు, ఆప్తులను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న వారికి తమ ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



## ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం

**●రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**●నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'లో వినతుల స్వీకరణ**



నిమ్మాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మేరకు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి పలు సూచనలు జారీ చేశారు.అధికారులు సమస్యను పరిష్కరిస్తారనే నమ్మకంతో ప్రజలు వినతులు సమర్పిస్తారని, అందుకు తగ్గట్టుగానే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పదే పదే అర్జీలు సమర్పించే అవసరం లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో పలుప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. విజ్ఞప్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మంత్రి. నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిని కలిశారు.


## గేట్ వే ఇండియాగా విశాఖపట్నం మారనుంది

**• పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



పార్వతీపురం (చైతన్యరథం): దేశంలో విశాఖపట్నం త్వరలో గేట్‌వే ఇండియాగా మారనుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించిన సిఐఐ ఏపీ 30వ భాగస్వామ్య సదస్సులో పాల్గొని వచ్చిన ఎమ్మెల్యే విజయచంద్ర సోమవారం పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ సారథ్యంలో జరిగిన సిఐఐ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు వివిధ రంగాల ప్రతినిధులు తరలివచ్చి కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో సుమారు 13 లక్షల కోట్ల పెట్టుబడులు ముందుకు వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలలోనే 613 ఒప్పందాలతో సుమారు 17 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అయితే సీఎం ఈ లక్ష్యాన్ని 20 లక్షల కోట్లకు పెంచి రానున్న ఐదేళ్లలో 50 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారన్నారు. విశాఖపట్నంతో పాటు రాయలసీమను కూడా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకేష్ ఎంతోకాలంగా ప్రయత్నాలు సాగించారని, ఆయన కృషి ఫలితంగానే విశాఖపట్నం అభివృద్ధి చెందనుందన్నారు. రానున్న మూడున్నరేళ్లలో సీఐఐ ఒప్పందాలను అమల్లోకి తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వ హయాంలో వచ్చిన పెట్టుబడిదారులకు వేధింపులకు గురి చేయడం వల్ల వారు వెనక్కి వెళ్లిపోయారన్నారు. అనంతపురంలో హార్టికల్చర్, ఫుడ్ పార్క్, రాయలసీమలో డ్రోన్ ఎలక్ట్రానిక్ సిటీ, విశాఖపట్నంలో డేటా సెంటర్లు, పార్వతీపురంలో ఐదు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోండి



గోపాలపట్నం (చైతన్యరథం): అర్హులైన దివ్యాంగులు సదరం క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు పేర్కొన్నారు. సోమవారం గోపాలపట్నం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సదరం (లోకో మోటార్) హెల్త్ క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వార్డు, సచివాలయాల్లో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఆ స్లాట్ ద్వారా ఇక్కడ సదరం సేవలతో పాటు సర్టిఫికెట్లు కూడా పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకురాలు సుజాత, అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య బృందం పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలంటే అంత అలుసా?

- నేషనల్ హైవే అధికారుల తీరుపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం
- రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టకపోవడం దుర్మార్గం
- స్పందించకపోతే కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని హెచ్చరిక



దెందులూరు (చైతన్యరథం): “25మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 100కు పైగా ప్రమాదాలపై ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయి. ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా కూడా హైవే అథారిటీస్ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. 15 రోజుల్లోగా అధికారులు చర్యలు తీసుకోకపోతే నేషనల్ హైవే అధికారులను, కాంట్రాక్ట్ సంస్థలను, సంబంధిత అధికారులను ప్రతివాదులుగా చేర్చుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తాం”. అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హెచ్చరించారు. ఏలూరులోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని పలు ప్రజా సమస్యలపై పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతి పత్రాలు అందజేశారు. దెందులూరు మండలంలోని సీతంపేట గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణం గతంలో ప్రజల రవాణా సౌకర్యాలకు విరుద్ధంగా ప్రమాదకరంగా రూపొందించడం వల్ల ఇప్పటివరకు దాదాపు 100కు పైగా ప్రమాదాలకు ఘటనలు జరిగాయని వాటిపై ఎఫ్ఐఆర్లు కూడా నమోదు అయ్యాయని, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 25 మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారని, అయితే ఈ సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఎన్నోసార్లు నేషనల్ హైవే అథారిటీస్ అధికారులకు సూచించడం జరిగిందని, ఎన్నో మార్లు మంత్రులు ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో సైతం నేషనల్ హైవే అధికారులకు సూచించిన కూడా తగిన చర్యలు చేపట్టకుండా ప్రజల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత నేషనల్ హైవే అధికారులపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మరో 15 రోజుల్లో హైవే అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, అవసరమైతే రోడ్ల మరమ్మతులు పూర్తయ్యే వరకు కూడా టోల్ చార్జీలు వసూలు చేయకుండా ఉండేలా కాంట్రాక్ట్ సంస్థపై చర్యలు చేపడతామని తెలిపారు. జాతీయ రహదారి అనేకచోట్ల కనెక్టివిటీ ప్రాంతాల్లో దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని, వాటిపై తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, అదేవిధంగా గుండుగలను వద్ద కేవలం నామమాత్రంగా ఫోటో బ్రిడ్జి నిర్మించి నేషనల్ హైవే అధికారులు ప్రజా సమస్యలను నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారని, ప్రజలకు స్థానిక గ్రామస్తులకు అసౌకర్యం కల్పించేలాగా వారి సమస్యలను పరిష్కరించకుండా ఈ విధంగా నామమాత్రంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేసి తప్పించుకుంటామంటే ఉపేక్షించమని ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో సైతం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరియు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ద్వారా సంప్రదించి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్, పర్వతనేని రామకృష్ణ, పరస వెంకట్రావు, జనసేన నాయకులు గరికపాటి చంటి సహా పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు



బుట్టాయగూడెం (చైతన్యరథం): 2026లో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ ఆర్. ఆశా తెలిపారు. సోమవారం బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత, బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలను ఆమె సందర్శించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఆమె వెంట ఉప విద్యాశాఖాధికారి రామన్నదొర, ఎంఈవో 1.2 బాబూరావు, నరేంద్రరాయ్, తదితరులు ఉన్నారు.

## పోలవరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల

పోలవరం (చైతన్యరథం): పోలవరం మండలం పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని ఆరు పంపుల ద్వారా సోమవారం నీటిని విడుదల చేస్తున్నట్లు పర్యవేక్షకుడు సురేష్ బాబు చెప్పారు. జలవనరుల శాఖ అధికారుల ఆదేశాల మేరకు పంపులను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా 2,100 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని చెప్పారు.

# జర్నలిస్టుల సంక్షేమం కూడా ప్రభుత్వం బాధ్యత : ఎంపీ పుట్టా

●ఏపీ డబ్ల్యూ జెఎఫ్ వన సమారాధన పోస్టర్ ఆవిష్కరణ

●పాల్గొన్న అప్కాబ్ చైర్మన్ గన్ని, ఎమ్మెల్యే బడేటి.. ఫెడరేషన్ నాయకులు..



ఏలూరు (చైతన్యరథం): జర్నలిస్టుల సంక్షేమం కూడా ప్రభుత్వం బాధ్యతని అందు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి వున్నాయని ఏలూరు ఎం పి పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపిడబ్ల్యు జెఎఫ్ )ఆధ్వర్యంలో ఈ నెల 23న ఏలూరులో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన పోస్టర్ను సోమవారం ఎంపి మహేష్ కుమార్ ఆవిష్కరించారు. అప్కాబ్ చైర్మన్, తెదేపా జిల్లాకమిటీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తదితర నాయకులు కూడా పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మీడియాకు ప్రభుత్వానికి అవినాభావ సంబంధం ఉందని ప్రభుత్వం పనితీరు పట్ల మొదటగా ప్రతి స్పందించేది మీడియాయేనని ఇద్దరూ పని చేసేది ప్రజలకోసమేనని విశ్లేషణ చేశారు.కూటమి ప్రభుత్వం పాత్రి కేయుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే అక్రిటిడే షన్లు మంజూరుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని చెప్పారు. కాగా కార్యక్రమంలో భాగంగా ఏపీ డబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.డి జబీర్ మాట్లాడుతూ... నిరంతరం వార్తల సేకరణ తదితర విషయాలలో తీరిక లేకుండా గడిపే పాత్రి కేయులకు అటవిడుపుగా కార్తీక వన సమారాధన ఏర్పాటు చేసాం అని వివరించారు. ఈ నెల 23వతేదీ ఆదివారం ఏలూరు సమీపం చొదిమెళ్ల ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు. జర్నలిస్టులతో పాటు ఏలూరులోని ప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రాముఖులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో నగరంలో జార్విన్ ఏవియేషన్ అకాడమీ

●పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్తో 400 నుంచి 500 మందికి ఉద్యోగ అవకాశాలు : ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వైజాగ్లో జరిగిన సిఐఐ పెట్టబడుల సదస్సులో భాగంగా రాజమండ్రికి రూ. 100 కోట్ల పెట్టుబడులు వచ్చాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి నగర చరిత్రలో ఇదొక మైలురాయి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జార్విన్ ఏవియేషన్ అకాడమీని శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి ఏర్పాటు చేయడానికి ఎంఓయు చేసుకున్నారని ఆయన తెలిపారు. హోటల్ లా హాస్పిన్లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలోని ప్రతి ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని ఈ పెట్టుబడులు రావడానికి ప్రయత్నాలు చేశామని దీనికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్నాయుడు ఎంతగానో సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. మార్పు దిశగా ఇది కీలక మలుపని ఆయన అన్నారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంటు కీలకమని ఆయన చెప్పారు. ఏకో సిస్టానికి ఇది నాంది పలుకుతుందని ఆయన అన్నారు. రాజమండ్రి నగర యువత కోసం రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిన శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్పై నమ్మకంతో విదేశీ, స్వదేశీ ప్రతినిధులు, పెట్టుబడిదారులు వైజాగ్ సదస్సుకు తరలివచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. అకాడమీ అధినేత శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి మాట్లాడుతూ... తమది రాజమండ్రి సమీపంలోని రాజోలు అని అందుకే రాజమండ్రితో తనకు అనుబంధం ఉందని, అందుకే ప్రాంతంలో ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని భావించామని చెప్పారు. దీనికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకరించారని, ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు సహకరించినట్లు చెప్పారు. పైలట్ కావాలన్న తన కోరిక తీరలేదని అందుకే ఈ అకాడమీ ద్వారా ఏవియేషన్ పైలట్లను తయారు చేస్తామని చెప్పారు. గత 17 సంవత్సరాలుగా హైదరాబాద్ కేంద్రంగా జార్విన్ సొల్యూషన్స్ నిర్వహిస్తున్నామని, 800 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు.

# రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్గా మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషి అమోఘం

●ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): రెండు రోజులు పాటు విశాఖ వేదికగా జరిగిన సి.ఐ.ఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్కు భారీ ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని ఇకనుంచి రాష్ట్ర దశ దిశ ఊహించనంతగా మారనున్నదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్రావు, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న, నాగుల్ మీరాతో సౌమ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం ఎంతగా శ్రమిస్తున్నారో విశాఖ సమ్మిట్ ద్వారా రుజువైందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13.25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు రాష్ట్రంలో ఉండే భౌగోళిక వసతులు చూసి పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ఉత్సాహం చూపారని అన్నారు. సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖలో ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘమైనదని తంగిరాల సౌమ్య కొనియాడారు. మరోవైపు రాష్ట్రంలో ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు తీసుకొచ్చేలా కృషి చేశారని అన్నారు.

# నదిలో స్నానానికి దిగి మత్స్యకారుడు గల్లంతు... అధికారుల గాలింపు

రేగిడి (చైతన్యరథం): నదిలో స్నానానికి దిగిన ఓ మత్స్యకారుడు గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా రేగిడి మండలం తునివాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు ముంతా లక్ష్మణరావు చేపల వేట ముగించుకొని నదిలో స్నానానికి దిగాడు. నదిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో లక్ష్మణరావు కొట్టుకునిపోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న తహసీల్దార్ కృష్ణలత, అగ్నిమాపక బృందం సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

# పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మళ్లీ రుజువైంది

- 5 ఏళ్లలో పైసా తీసుకు రాలేని వైసీపీవి పనికిరాని విమర్శలు
- విశాఖ సదస్సు రాష్ట్రాభివృద్ధికి బలమైన బ్లూ ప్రింట్: జీవీ ఆంజనేయులు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ సీఐఐ సదస్సులో వెల్లువెత్తిన పెట్టుబడుల సునామీతో రైజింగ్ ఆంధ్రా సత్తా మరోసారి రు జువైందని, అయిదేళ్లలో పైసా తీసుకునిరాని వైకాపా వాళ్లు దానిపై చేసే పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన పనిలేదన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన బ్లూప్రింట్ ఇచ్చిన ఇలాంటి కార్యక్రమంపైనా బ్లూ మీడియా విషం కక్కడం విషాదకరమని మండిపడ్డారు. 12 ప్రధాన రంగాల్లో 13.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి ఒప్పందాలు కుదరడం రాష్ట్ర చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డ్ అన్న జీవీ అందుకు సంతోషించాల్సింది, సంబరాలు చేయాల్సింది పోయి చౌకబారు విమర్శలు చేయడం వైకాపా దివాళాకోరు, దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కూటమి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి న 20లక్షల ఉద్యోగాలకు మించిన ఫలితాలు వచ్చేలా జరుగుతున్న కృషిని ఓర్వలేని ఏడుపుల ని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో చంద్రబాబు అనే అయస్కాంతం ప్రపంచవ్యాప్త పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నంత వరకు ఇకపై ఏపీ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి కల్పన కోసం సమగ్ర విధానాలతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. విశాఖ పెట్టుబడుల సదస్సుతో రాష్ట్ర ఆర్థిక జీవనాడిగా ఉన్న విశాఖకు బలమైన పునాది పడిందని, పెట్టుబడిదారుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం లక్షల కోట్ల పెట్టుబడులే అన్నారు. మంచి పాలన, ఆకర్షణీయ మైన విధానాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం... అన్నీ వెరసి అంతర్జాతీయ పెట్టుబడి దారులకు ఏపీని అత్యంత ఆకర్షణీయ గమ్యస్థానంగా నిలబెట్టాయని తెలిపారు. ఇదే సమయంలో అభివృద్ధి వికేంద్రీకరణపైనా కూటమి ప్రభుత్వం అత్యంత దృష్టి సారించిందని స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సీఐఐ సమ్మిట్ : గోనుగుంట్ల కోటేశ్వరరావు



పల్నాడు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సీఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోణుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ... సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందని అన్నారు. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారని. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయన్నారు. చంద్రబాబు, లోకేష్‌కి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్‌ను చూపిందని మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు.

# పేదల కష్టం తెలిసిన గొప్ప నేత సీఎం చంద్రబాబు

- 21 మంది బాధితులకు రూ.11 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (చైతన్యరథం): రాష్ట్రంలో పేదల కష్టం తెలిసిన గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబు అని,బాధల్లో ఉన్న ప్రజలకు సహాయం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందే ఉంటారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 21 మంది బాధితులకు మంజూరైన 11 లక్షల చెక్కులను...టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో కూటమి నేతలతో కలిసి సోమవారం ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మరియు సీఎం చంద్రబాబుకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. వివిధ కారణాలతో ఆరోగ్యశ్రీ లేనివారికి సీఎంఆర్‌ఎఫ్ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రజలకు ఎంతో సహాయంగా ఉండే సీఎం సహాయనిధి వ్యవస్థను ఐదేళ్లుగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పేద, మధ్యతరగతి వర్గాల ఆరోగ్య సంరక్షణకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీకి మరుపిళ్ల అందించిన సేవలు చిరస్మరణీయం

- ఏపీ నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల  పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఏపీ నగరాల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరుపిళ్ల తిరుమలేష్ (59) మృతి పార్టీకి తీరని లోటని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సోమవారం తెల్లవారు జామున మరుపిళ్ల తిరుమలేష్ ఆయన నివాసంలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. పశ్చిమ నియోజకవర్గం కోమల్ విలాస్ సెంటర్‌లోని శిల్పా ఆశ్రమం వీధిలోని ఆయన నివాసం వద్ద మరుపిళ్ల తిరుమలేష్ పార్థివదేవానికి ఎంపీ కేశినేని శివనాథ్, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, నాగవంశీయుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న)లతో పాటు టిడిపి నాయకులతో కలిసి పూలమాల వేయటంతో పాటు, తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. తిరుమలేష్ మృతి పట్ల ఎంపీ కేశినేని శివనాథ్ సంతాపం ప్రకటించారు. తిరుమలేష్ భార్య కేదారేశ్వరి, కుమారుడు సోహైల్, కుమార్తె జ్ఞానేశ్వరిలకు ఎంపీ కేశినేని శివనాథ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అండగా వుంటుందని భరోసా కల్పించారు.

# సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్

- రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు
- మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధి : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): విశాఖపట్నంలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయవంతమైందని, ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో రూ. 13.26 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఒప్పందాలు కుదుర్చుకోగా 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో నిర్వహించినప్పటికీ ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాల్లోనూ సమానంగా పెట్టుబడులు పెట్టేలా మంత్రి లోకేష్ పారిశ్రామికవేత్తలకు దిశానిర్దేశం చేశారని వివరించారు. పవర్ సెక్టార్, డ్రోన్ రెన్యువబుల్ ఎనర్జీ, టెక్స్ టైల్ హబ్‌గా రాయలసీమ, క్వాంటం, ఆక్వా, పోర్టు ఆధారిత ఇండస్ట్రియల్ హబ్‌గా కోస్తా ఆంధ్ర, డాటా టెక్నాలజీ, ఏఐ సంస్థలు ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్నాయని తద్వారా మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితోపాటు ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్.ఎస్.ఎం.ఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ద్వారా అన్ని నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తద్వారా నిరుద్యోగులకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ పేర్కొన్నారు. విశాఖ సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులతో, 16.13 లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా 613 ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. సదస్సుకి ఒకరోజు ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 1.26 లక్షల ఉద్యోగాలు కల్పించేలా 35 సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్న విషయం తేటతెల్లమవుతుందన్నారు. సదస్సు తొలి రోజు రూ.28.26 లక్షల కోట్ల పెట్టుబడులతో 12.05 లక్షలు మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు యార్లగడ్డ వివరించారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత




మైలవరం (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 33 శాతం పంట నష్టపోతే కేంద్ర ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయన్నారు. అయితే, మైలవరం నియోజకవర్గంలో పరిస్థితి మరోలా ఉందన్నారు. కేంద్రం నిబంధనలు సడలించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో సీసీఐ నిబంధనలకు అనుగుణంగా తేమశాతం 12కు మించకుండా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

# విశాఖ సీఐఐ సమ్మిట్ విజయవంతం

- భారీ పెట్టుబడులతో ఉద్యోగాల వెల్లువ - గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): విశాఖలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు సక్సెస్ అవ్వడానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషే కారణం. రాక్షస పాలన అంతం అవ్వడంతో పారిశ్రామికవేత్తల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగి పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద ఎత్తున క్యూ కట్టారని, సదస్సుల్లో 613 ఎంవోయూలు ద్వారా రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు కాగా 16 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పిస్తున్నారు. అభివృద్ధిని రాష్ట్రమంతటా విస్తరిస్తూ... అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ..... సీఐఐ పార్టర్నర్ షిప్ సమ్మిట్ - 2025లో ప్రజా రాజధాని అమరావతికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం అంటే రాజధాని అభివృద్ధి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో అర్థమౌతుంది. ప్రతిష్టాత్మకమైన క్వాంటం వ్యాలీని అమరావతిలోనే ఏర్పాటు చేయడాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారు. రైట్ ప్లేస్, రైట్ పీపుల్, రైట్ ఇండస్ట్రీ, పద్ధతిలో ప్రభుత్వం పెట్టుబడులను ప్రాంతాల వారీగా విభజించి వికేంద్రీకరణ చేయడం గర్వకారణం. ట్రైలర్ కే జగన్ వెన్నులో ఒణుకు మొదలయ్యింది. వైసీపీ ఐదేళ్లల్లో ఒక్క ఫేక్ సీఐఐ సదస్సు చేసి దేశ ప్రజలందరి ముందు అభాసుపాలు చేసి రాష్ట్ర ప్రతిష్టను కోల్పోయేలా చేశారు. కాని నేడు కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలను రాష్ట్రానికి రప్పించి పరువు నిలబెడుతున్నారు.

# లక్ష్యసాధనలో వేగం పెంచిన మంత్రి నారాయణ

## పలు ప్రభుత్వ పాఠశాల్లో పరిశీలనకు సుడిగాలి పర్యటన



నెల్లూరు, చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేదపిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. లక్ష్య సాధనలో స్పీడ్ పెంచిన మంత్రి పీ4 ద్వారా వీఆర్సీ తరహాలో మరో పదిహేను హైస్కూళ్లను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. నెల్లూరు నగరంలోని 45 వ డివిజన్ కర్లాల మిట్ట ఎంసీహెచ్ 6వ డివిజన్ వైవీఎం 7వ డివిజన్ బీవీఎస్ 9వ డివిజన్ ఎంసీహెచ్ఎస్ చిన్న బాలయ్య నగర్ హైస్కూల్‌ను మంత్రి నారాయణ సోమవారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఆధునీకరణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు భవనాల నిర్మాణం, ప్లే గ్రౌండ్ ఏర్పాటుకు డిజైన్లు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ గతప్రభుత్వం విద్యావ్యవస్థను అధోగతిపాలు చేసిందని ధ్వజమెత్తారు. స్కూళ్లను మూసేయటం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. తాను చదివిన వీఆర్, ఒరుగంటి రుక్మిణమ్మ స్కూళ్లను కూడా మూసేసారని మండిపడ్డారు. అయితే యువనేత లోకేష్ సహకారంతో ఇచ్చిన హామీ ప్రకారం వీఆర్సీని అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. అదే తరహాలో మరో పదిహేను హై స్కూళ్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఒకటి నుంచి పదోతరగతి వరకు విద్యాభ్యాసం ఉండేలా చేస్తామన్నారు. వచ్చే ఏడాది జూన్ కల్లా అత్యున్నత ప్రమాణాలతో స్కూల్స్ సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ స్కూల్స్ లో చదివే పిల్లలకి నారాయణ కాంపిటీటివ్ మెటీరియల్ ఇస్తామని చెప్పారు. అలాగే నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ కూడా ఇస్తామని నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డిని ఆదేశించామన్నారు. స్కూళ్ల దత్తతకు ముందుకొచ్చిన దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు నగర అధ్యక్షుడు మామిడాల మధు, 45వ డివిజన్ అధ్యక్షుడు సుజనా కుమార్,క్లస్టర్ ఇంచార్జి శ్రీకాంత్ రెడ్డి,కో క్లస్టర్ రవి, 6వ డివిజన్ అధ్యక్షుడు కొండప్రవీన్ శంకర్, కో క్లస్టర్ అన్నపూర్ణ,జనరల్ సెక్రెటరీ సాయి కుమార్, వైస్ ప్రెసెండెంట్ విజయలక్ష్మి,7వ డివిజన్ కార్పొరేటర్ మాల్యాద్రి,డివిజన్ ఇంచార్జి సాగర్,యూనిట్ ఇంఛార్జి వేణు గోపాల్ రెడ్డి, 9వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి బాలాజీ, ప్రెసిడెంట్ పాకాల పెంచలయ్య యూనిట్ ఇంచార్జి నాగేశ్వర రావు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్య సమస్యలు పరిష్కరించండి

## ఆరోగ్య మంత్రి సత్యకుమార్‌కు నివేదిక అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత, అవసరమైన వైద్య సేవల విస్తరణ, పరికరాల లభ్యత తదితర ప్రజా ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, కనిగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల సంఖ్యను తక్షణం పెంచాలని, అత్యవసర సేవల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌కు నూతన భవనం కేటాయించినందుకు మంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం కనిగిరి పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు దోహదం చేయనుందని తెలియజేశారు. రోజూ జరిగే డయాలసిస్ కంటే మరింత మందికి డయాలసిస్ సేవలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కూడా ఉన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ప్రజోపయోగ పనులు

## పొదలకూరు మండలం నల్లపాలెంలో మీడియాతో సర్వేపలి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



పొదలకూరు, (చైతన్యరథం): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి యూరియా కోసం జైలుకెళ్లాల్సిన అవసరం లేదని చేసిన పాపాలు చాలా ఉన్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే కొన్ని పాపాలకు జైలుకు పోయివచ్చాడన్నారు. ఇంతకన్నా బాధించేది ఏమీ ఉండదన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ఇప్పటికే అన్ని కాలువలకు నీరు విడుదల చేశామని, ఒక టీఎంసీకి కచ్చితంగా 10 వేల ఎకరాలకు తగ్గకుండా పంట పండించే బాధ్యత రైతులతో పాటు అధికారులపైనా ఉందన్నారు. సేద్యం చేసే ప్రతి రైతుకు యూరియా అందేలా ముందస్తుగానే కార్డులు అందిస్తున్నామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎకరాకు 3 యూరియా బస్తాలు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఎరువుల కొరత జాతీయ స్థాయి సమస్య అన్నారు. అది సర్వేపల్లికో, నెల్లూరుకో పరిమితం కాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలకు యూరియా అందకుండా వేధించారన్నారు. టీడీపీ సానుభూతి పరుల భూముల రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేశారన్నారు. ఇప్పుడేమో నిత్యం నన్ను, చంద్రబాబు నాయుడిని, ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న మంచి ఆయనతో పాటు వాళ్ల పార్టీకీ కనిపించదన్నారు. యూరియా విషయంలో మేం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకుంటామని రైతులకు ఉపయోగపడే డొంక రోడ్లు, లింక్ రోడ్ల విషయంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటికే పలు రోడ్లకు నిధులు మంజూరు చేశామన్నారు. ప్రజాపయోగ పనుల విషయంలో రాజకీయాలకు తావే లేదని స్పష్టం చేశారు. చీమకు కూడా హాని తలపెట్టే మనస్తత్వం మాది కాదన్నారు. గోవర్ధన్ రెడ్డి మాదిరిగా అమాయకులను జైళ్లకు పంపలేదని, నల్లపాలెంలో సురేష్ రెడ్డి పొలాల్లో పైపులను ధ్వంసం చేయించినట్లు చేయలేదన్నారు. చేతనైతే పేదలకు సాయం చేస్తాం కానీ...కాకాణి మాదిరిగా అమాయకులను వేధించాల్సిన అవసరం తమకు లేదని సోమిరెడ్డి పేర్కొన్నారు.

# అన్నదాతకు కూటమి తీపి కబురు

## దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, (చైతన్యరథం): రెండవ విడత అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు ఈనెల 19వ తేదీ రైతులు ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం క్రమం తప్పకుండా రెండవ విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యవసాయమంత్రి అచ్చం నాయుడుకు డాక్టర్ లక్ష్మీ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీఈ పథకం నిధులు జమ అయ్యే విధంగా సంబంధిత వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. రైతుల అర్హత వివరాలు ఆన్లైన్లో సులభతరంగా నమోదు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఏర్పాట్లు సిద్ధం చేస్తుందన్నారు. రెండో విడత 5,000 సుఖీభవ నిధులు పీఎం కిసాన్ మరో రెండు వేల తో కలిపి మొత్తం 7,000 రైతులు ఖాతాలలో జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం రైతులకు ఎంతో పండుగ అని ఆమె అభివర్ణించారు. మరోసారి రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం మన ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని నిరూపితమైందన్నారు. ఎన్పీసీఐలో ఇనియాక్టివ్ గా ఉన్న ఖాతాలను యాక్టివ్ చేయాలని క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు సమన్వయం చేసుకొని పర్యవేక్షించి అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది అన్నారు. రెండవ విడత సుఖీభవ కిసాన్ పథకం కింద 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతున్నట్లు ఆమె వివరించారు.

# సీఎం చంద్రబాబు చొరవతో ఏపీకి పెట్టుబడుల వెల్లువ



నెల్లూరు, చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతతో సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై సోమవారం నెల్లూరులోని తమ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మినిస్టర్ నారా లోకేష్ కృషితో సీఐఐ సమావేశం ద్వారా సాధించిన ప్రగతిని, పెట్టుబడులను, జిల్లాకు వస్తున్న కంపెనీలు తదితరాలను వివరించారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులతో నిరంతరం జరిపిన సంప్రదింపులతో ఇది సాధ్యమైందన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో ఏపీ మళ్లీ దేశంలోనే నెంబర్ వన్ అవుతోందని చెప్పారు. ప్రభుత్వం తొలుత 8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తే అంతకుమించి 13.25 లక్షల కోట్లు రావడం గొప్ప విషయమన్నారు. వీటి ద్వారా దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పేపర్లపై కాకుండా భూమిపై శంకుస్థాపనలు చేసి పూర్తి చేసేలా కంపెనీలను ఫాలోఅప్ చేసి ఏర్పాటు చేస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత 17 నెలలుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, ఈ పెట్టుబడుల ప్రవాహాన్ని చూస్తుంటే ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్ అని నమ్మకం కలుగుతోందన్నారు. ఇంత భారీ స్పందన ఊహించలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ 20 లక్షల ఉద్యోగాలు సాధించేందుకు చేరువలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వం పేపర్‌పై పెట్టుబడులు చూపిస్తే.. కూటమి ప్రభుత్వం వాస్తవ పెట్టుబడులు చూపుతోందని అన్నారు. ఇది మంచి ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమన్నారు. అన్యాయం, అక్రమాలు లేకుండా పాలన సాగిస్తున్నారని చెప్పారు. కోవూరు నియోజకవర్గంలో కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ వీరేంద్ర నాయుడు, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, టీడీపీ నాయకులు వంశీరెడ్డి, ఇందుకూరుపేట మండలపార్టీ అధ్యక్షులు పవన్‌కుమార్‌రెడ్డి, కే.వి శేషయ్య, శ్యాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చొరవతో ఏపీకి పెట్టుబడుల సునామీ




## కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి వెల్లడి

కోడుమూరు, (చైతన్యరథం): విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైన సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముందడుగు, దూరదృష్టి, సాంకేతికత ఆధారిత పథకాలు గ్లోబల్ వేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టతను మరోసారి నిలబెట్టాయని పేర్కొన్నారు. విశాఖ సమ్మిట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు రాబట్టడానికి పెద్ద అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. పరిశ్రమలు, ఇన్నోవేషన్, ఐటీ, తయారీ రంగాలపై పెట్టుబడిదారులు చూపుతున్న ఆసక్తి రాష్ట్ర భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తుందదన్నారు. ఈ సమ్మిట్ విజయాన్ని సీఎం చంద్రబాబు కార్యాచరణకు నిదర్శనంగా ప్రపంచం మరోసారి గుర్తించిందని అన్నారు. సదస్సుల్లో 640 మంది అంతర్జాతీయ ప్రతినిధులు ,4975 పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించకపోతే తలెత్తే దుష్ఫలితాలను వైసీపీ హయాంలో చూశామన్నారు.గత ప్రభుత్వ విధానాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల కోసం ఎస్క్రో అకౌంట్ చంద్రబాబు ప్రవేశ పెట్టారన్నారు. పరిశ్రమలకోసం ల్యాండ్ పర్మిషన్ అన్నింటికోసం మంత్రుల ఆధ్వర్యంలో కమిటీ సీఎం చంద్రబాబు వేశారన్నారు. చంద్రబాబు పెట్టుబడుల ప్రభావం కోడుమూరు నియోజకవర్గం సహా మొత్తం రాయలసీమలో ఉద్యోగావకాశాలు పెరగడానికి దోహదం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉమాపతి నాయుడు సుబ్బారెడ్డి, నాగేశ్వర యాదవ్, నంద్యాల నాగేంద్ర, పోతు రాజు రవి కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# పరిశుభ్రత పౌరుల బాధ్యత

## ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప, (చైతన్యరథం): నగరంలో మసాపేట సర్కిల్ ప్రాంతంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సంబంధిత శాఖ అధికారులతో కలిసి "మన కడప, స్వచ్ఛ కడప"కార్యక్రమం నిర్వహించారు. 26వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ చవముడి శంకర్, టీడీపీ షైక్ రహమతుల్లా, ఇర్ఫాన్, రాఘవ, ప్రతాప్, చరణ్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతికి చిరునామా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్




## జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి

జమ్మలమడుగు, (చైతన్యరథం): నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించిన జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సమ్మిట్ ఆంధ్ర ప్రదేశ్ ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ఎంతో వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా %జ××% భాగస్వామి సదస్సు నిలిచిందన్నారు.రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారన్నారు. .అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరిగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్ళీ ట్రాక్ పైకి వచ్చిందని నిరూపించింది. జగన్ రెడ్డి విధ్వంసం విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన కంపెనీలను చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు అనుసరిస్తున్న విధానాలను అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయి.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసన్ రెడ్డి, నాగ లక్ష్మయ్య, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# గొలగమూడి వెంకయ్య స్వామి ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

వెంకటాచలం, (చైతన్యరథం): మండలం గొలగమూడిలోని శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమంలో నిర్వహించిన కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకయ్య స్వామిని దర్శించుకోవడంతో పాటు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని కార్యకలాపాలను పరిశీలించారు. టీటీడీ జేఈఓగా సుదీర్ఘకాలం సేవలందించిన బాలసుబ్రహ్మణ్యం గొలగమూడి ఆశ్రమాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా వెంకయ్య స్వామి ఆశ్రమంలో సేవచేదిస్తున్నారన్నారు. ఆశ్రమానికి కోట్లాది రూపాయల ఫండ్ సృష్టించారన్నారు. ఆశ్రమ పరిధిలో కట్టిన హాస్టల్, హాస్పిటల్, స్కూలు బిల్డింగ్ అద్భుతంగా ఉన్నాయన్నారు. సొంతంగా సబ్ స్టేషన్ కట్టించుకోవడంతో పాటు రూ.1.50 కోట్లు వెచ్చించి గొలగమూడిలో సిమెంట్ రోడ్లు నిర్మించారు ఏడాదికి 10 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప విషయమన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జగదీష్ ప్రతి నెలా గొలగమూడికి వచ్చి పేదలకు వైద్యసేవలు అందిస్తున్నారు ఇక్కడ కృత్రిమ అవయవాలు తయారు చేసి అవసరమైన వారికి పంపిణీ, భక్తులకు ధ్యానమందిరంతో పాటు వసతి కాటేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఐఏఎస్ అధికారిగా ఉద్యోగ విరమణ చేసిన తర్వాత టాటా కంపెనీలో పనిచేసిన బాలసుబ్రహ్మణ్యం ఆ సంస్థ సహకారంతో గొలగమూడిలో రూ.1 కోటితో హాస్టల్ భవనం కట్టించారని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశీస్సులు రాష్ట్రానికి, ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు.

# ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్‌లకు పాలాభిషేకం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత, పరిటాల రామ్

రాప్తాడు, (చైతన్యరథం): ప్రజలు, రైతులు చేసిన పోరాటాలతోనే రాప్తాడుకు రేమాండ్స్ పరిశ్రమ వచ్చిందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. విశాఖ వేదికగా జరిగిన సమ్మిట్ లో రాప్తాడు సమీపంలో రేమాండ్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఒప్పందం జరిగిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. పాత జాకీ పరిశ్రమ స్థలంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కు భారీ గజమాలతో సత్కారం చేసి అభిమానం చాటుకున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆరోజు ఎన్నో ప్రయత్నాలు జరిగాయన్నారు. అప్పట్లో ఆటోనగర్ ను కూడా ఈ ప్రాంతానికి తీసుకొచ్చారన్నారు. ఆ తర్వాత జాకీ పరిశ్రమ రావడంతో.. నియోజకవర్గం అభివృద్ధి ఇంకా ఎక్కువగా జరుగుతుందని ఆశించారన్నారు. ఈ ప్రాంతంలో 6వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే విధంగా జాకీ పరిశ్రమను తీసుకువచ్చారన్నారు. ఆ పరిశ్రమ ప్రారంభించే సమయంలోనే ప్రభుత్వం మారడంతో పరిస్థితులన్నీ మారిపోయాయన్నారు. అప్పట్లో ప్రకాష్ రెడ్డి అతని సోదరులు జాకీ పరిశ్రమ నిర్వాహకులను ఇంటికి పిలిపించి కమీషన్ల కోసం అవమానించారన్నారు. జాకీ పరిశ్రమ వెళ్ళిపోవడంతో ఈ ప్రాంత రైతులు, మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారన్నారు. కోర్టులు కేసులకు కూడా వెనుకాడేది లేదన్నారు. మంత్రి నారా లోకేష్ అప్పట్లో పాదయాత్ర చేసిన సమయంలో ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను, జాకీ పరిశ్రమ వెళ్లిపోయిన తీరును వివరించామన్నారు. వీటన్నింటి ఫలితంగానే 1200 కోట్ల రూపాయలతో జిల్లాలో రేమాండ్స్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు వచ్చిందన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో ఈ పరిశ్రమ రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రకాష్ రెడ్డి ఎదుటివారి మీద నిత్యం ఏదో ఒక ఆరోపణలు చేస్తుంటారన్నారు. పేదల ఇళ్లలో 200 కోట్ల రూపాయలు దోచేశారన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆరోజు జాకీ పరిశ్రమ కోసం ఈ ప్రాంత రైతులు ఎంతో ఉదారంగా భూములు ఇచ్చారన్నారు. ఎకరానికి 29 లక్షల రూపాయలతో రైతులు భూములు ఇవ్వగా.. 2017లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందన్నారు. పరిశ్రమ ప్రారంభించిన రోజు నుంచి రెండేళ్లలో పూర్తి చేస్తారని ఆమె స్పష్టం చేశారు. ఓవైపు రేమాండ్స్ పరిశ్రమ, ఇంకోవైపు జాతీయ రహదారి, అటువైపు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ఉన్నాయన్నారు. రాప్తాడు భవిష్యత్తులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. 1కోటి 50లక్షల రూపాయలతో పండమేరు వద్ద ప్రత్యేకంగా పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితో పెట్టుబడుల వెల్లువ



## మంత్రి ఫరూక్, ఎమ్మెల్యే జయసూర్య వెల్లడి

నంద్యాల, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా భాగస్వామ్య సదస్సు నిలిచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్ అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి, నందికొట్కూరు ఎమ్మెల్యే గీతా జయసూర్య మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందని అన్నారు. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని. జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పరి సురేష్ కుమార్, దూదేకుల దస్తగిరి పాల్గొన్నారు



# సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదం బాధాకరం



## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. రియాద్‌లోని ఎంబసీ జెడ్డాలోని కాన్సులేట్ కావాల్సిన సహాయం అందిస్తున్నాయని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సౌదీ అరేబియా ప్రభుత్వ అధికారులతో భారత ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

యాత్రికులతో వెళ్తున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. డీజిల్ ట్యాంకరు ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 45 మంది సజీవ దహనమయ్యారు.

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. ఈ. కష్ట సమయంలో దేవుడి వారికి ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. మదీనాలో భారత పౌరులకు జరిగిన ప్రమాదంపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్లోని ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నాయని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

సౌదీ అరేబియాలోని మదీనా-మక్కా హైవేపై జరిగిన విషాదకరమైన బస్సు ప్రమాదంలో భారతీయ యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా బాధించింది. మన రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నాం. వారు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. సాధ్యమైన అన్నిరకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. రిజుజు వెల్లడించారు.




## త్వరలో భారత్, చైనా మధ్య
# ఎగరనున్న ఎయిరిండియా సర్వీసులు

### బృహత్తర ప్రణాళికకు తుది మెరుగులు

దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా భారత్-చైనా మధ్య సర్వీసులు ప్రారంభించనుంది. 3828 ఫిబ్రవరిలో ఢిల్లీ-షాంఘై సర్వీసును ప్రారంభించే అవకాశం ఉంది. దాంతో పాటు ముంబయి-షాంఘై కొత్త మార్గంలో కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రణాళికలు వేసినట్లు ఎయిరిండియా సీఈఓ, ఎండీ క్యాంప్ బెల్ విల్సన్ వెల్లడించారు. ఈ పునఃప్రారంభం ప్రాచీన నాగరికత కలిగిన ఆధునిక ఆర్థిక శక్తి కేంద్రాల మధ్య వారధిగా ఉంటుందని అభివర్ణించారు. దీనివల్ల ప్రయాణికులు వ్యాపార, వాణిజ్య, వైద్య సంరక్షణ, విద్య, సాంస్కృతిక రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు వీలు కలుగుతుందని వెల్లడించారు. వారానికి నాలుగుసార్లు దిల్లీ-షాంఘై విమాన సర్వీసు ఉంటుందని తెలుస్తోంది. చైనా ఈస్టర్న్ ఎయిర్ లైన్స్ సంస్థ గతవారం షాంఘై, ఢిల్లీ సర్వీసును 85 శాతం అక్యుపెన్సీతో నడిపింది. ఐదేళ్ల విరామం తర్వాత భారత్‌కు నేరుగా విమాన సర్వీసులను నడిపినచైనా తొలి విమానయాన సంస్థగా ఇది నిలిచింది. ఇండిగో కూడా సర్వీసులు ప్రారంభించింది.కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఆ తర్వాత తూర్పు లద్దాఖ్ ఉద్రిక్తతల వల్ల వీటి పునరుద్ధరణ సాధ్యం కాలేదు.గత నెల 26న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. అప్పుడు కోల్‌కతా నుంచి బయల్దేరిన ఇండిగో విమానం గువాంగ్‌లో దిగింది.

# అల్ ఫలా యజమాని సోదరుడి అరెస్టు




## ముమ్మరంగా సాగుతున్న ఢిల్లీ పేలుడు కేసు దర్యాప్తు

ఢిల్లీ పేలుడు కేసులో విచారణ ఎదుర్కొంటున్న అల్ ఫలాహ్ యూనివర్సిటీ చైర్మన్ జావెద్ సిద్ధిఖీ సోదరుడిని మధ్యప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. 25 ఏళ్ల క్రితం మధ్యప్రదేశ్లోని మహూ ప్రాంతంలో జరిగిన ఆర్థిక మోసం కేసులో నిందితుడైన అతణ్ని హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు.

అరెస్ట్ అయిన వ్యక్తి పేరు హమూద్ అహ్మద్ సిద్ధిఖీ దాదాపు 25 ఏళ్ల క్రితం మహూలో ఒక నకిలీ ప్రైవేట్ బ్యాంకును స్థాపించాడు. ప్రజల డబ్బును రెట్టింపు చేస్తామని నమ్మబలికాడు. వందలాది మంది ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించాడు. ఈ స్కామ్ బయటపడగానే 2000వ సంవత్సరంలో తన కుటుంబంతో సహా మహూ నుంచి పరారయ్యాడు. అప్పటి నుంచి పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు. మహూ సబ్ డివిజనల్ ఆఫీసర్ ఆఫ్ పోలీస్ లలిత్ సింగ్ సికర్వార్ ప్రకారం. హమూద్‌ను ఆదివారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. అతను లో- ప్రొఫైల్ను మెయింటైన్ చేస్తూ షేర్ ట్రేడింగ్ చేస్తున్నాడు. దిల్లీ పేలుడు కేసు విచారణలో భాగంగా పోలీసులు జావెద్ సిద్ధిఖీ పూర్వాపరాలను పరిశీలించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో హమూద్పై చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మోసం కేసు వివరాలు బయటపడ్డాయి.

### చైర్మన్‌కు పోలీసుల సమన్లు

యూనివర్సిటీ కార్యకలాపాలు, దానితో సంబంధం ఉన్న వ్యక్తులపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి జావెద్ సిద్ధిఖీ స్టేట్మెంట్ చాలా ముఖ్యమని పోలీసులు భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రవాద కేసు దర్యాప్తులో భాగంగా ఢిల్లీ పోలీసులు జావెద్‌కు రెండు సమన్లు జారీ చేశారు. వర్సిటీపై నమోదైన ఫోర్జరీ, మోసం కేసుల విచారణకు సంబంధించి కూడా సమన్లు పంపారు. గత వారం ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు కేసు విచారణలో భాగంగానే ఈ సమన్లు జారీ చేశారు. ఆ ఘటనలో 13 మంది చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డ విషయం తెలిసిందే. పేలుడుకు సంబంధించిన అనుమానితులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అందుకే వర్సిటీ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలనా: అనుమతులను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# ఉగ్ర ముఠాలకు మద్దతిస్తే మట్టుబెట్టేస్తాం



## పాక్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక

పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్ర హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాద ముఠాలను ఎగదోయడం మానుకోకుంటే ఆ దేశ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని, తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని జనరల్ ద్వివేది అన్నారు. ఆపరేషన్ సిందూం, సమయంలో పాకిస్థాన్లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని, రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాకకు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం బ్లాక్ మెయిళ్లకు భయపడే స్థితిలో భారత్ లేదని శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఒక్కతాటిపై పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇంతకు ముందుతో పోల్చితే పొరుగు దేశమైన చైనాతో భారత్ సంబంధాలు బలపడుతున్నాయని ద్వివేది పేర్కొన్నారు. సరిహద్దుల నిర్వహణపై తాజాగా ఇరుదేశాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగినట్లు తెలిపారు. సైనిక, దౌత్య మార్గాల్లో లోతైన చర్చలు జరిపేందుకు భారత్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత పరిస్థితులు కొనసాగించేందుకు ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నాయి.

# ఆరు నగరాల్లో పేలుళ్లకు పన్నాగం

## ఉగ్ర కుట్రలో కీలకం మేడమ్ సర్జన్

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటనపై దర్యాప్తు సంస్థలు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేడమ్ సర్జన్, డీ-6 వంటి పదాలు వెలుగులోకి వచ్చాయి. నిషేధిత జైషే మహ్మద్ అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న 43 ఏళ్ల 'మేడమ్ సర్జన్' షాహిన్ షాహిద్ ఉగ్రనెట్వర్క్‌కు కీలకంగా వ్యవహరించింది. ఈ నెట్వర్క్ ఆరు నగరాలు లక్ష్యంగా డీ6 మిషన్‌కు ప్లాన్ చేసిందని విచారణలో భాగంగా అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఏఏ నగరాలను లక్ష్యంగా చేసుకోవాలి. నియామక వ్యూహాలు, డబ్బు తరలింపు, రహస్య పద్ధతిలో సమాచార మార్పిడి వంటి ప్లాన్లు బయటకు వస్తున్నాయి. జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌లో అరెస్టు చేసిన ఉగ్ర అనుమానితులను విచారించగా ఇవన్నీ వెలుగులోకి వస్తున్నాయి. అధికారిక వర్గాల ప్రకారం, ఫరీదాబాద్లో అరెస్టయిన షాహిన్ టెర్రర్ మాడ్యూల్‌కు కీలక వ్యక్తి, ఆమె నుంచి స్వాధీనం చేసుకున్న డైరీలు, డిజిటల్ ఫైల్స్ ఇప్పుడు ముఖ్యమైన ఆధారాలుగా మారాయి. డిసెంబరు 6న భారీ కుట్ర చేసేందుకు ఈ నెట్వర్క్ ప్లాన్ చేసినట్లు వాటిని బట్టి తెలుస్తోంది. ఎర్రకోట పేలుడు బాంబర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఈ మాడ్యూల్లో భాగం. వీరికి జైషే మహ్మద్‌తో సంబంధాలు ఉన్నాయి. విచారణలో భాగంగా షాహిన్ ఖాతాలను ఆడిట్ చేస్తున్నారు. ఢిల్లీ, కాన్పూర్, లఖ్నవూలో ఉన్న ఏడు బ్యాంక్ ఖాతాలను పరిశీలిస్తున్నారు. ఆమె అనూహ్యంగా మిస్ అయ్యే వరకు జీఎస్వీఎం





మెడికల్ కాలేజ్‌లో పనిచేసింది. ఆ సమయంలో ఆమె ప్రవర్తన ఎలా ఉండేదనే దానిపైనా ఆరా తీస్తున్నారు. షాహిన్ మృధు స్వభావి అని ఆమెతో పనిచేసినవారు చెప్పారు. విడాకుల బాధ నుంచి బయటపడేందుకు ఇబ్బంది పడేదన్నారు. ఇంటివద్ద చూసుకోవడానికి ఎవరూ లేకపోతే.. తన చిన్న బిడ్డను తీసుకొని విధులకు హాజరయ్యేదని వెల్లడించారు. క్యాంపస్ హౌస్‌లో నివసించిన ఆమెకు అందరితో మంచి సంబంధాలు ఉండేవని తెలుస్తోంది. 2013లో అనూహ్యంగా తన విధులకు తాత్కాలిక విరామం ఇచ్చిన ఆమె 2014లో తిరిగివస్తానని వెళ్లిపోయింది. తర్వాత మళ్లీ ఎప్పుడూ రాలేదని దర్యాప్తులో వెల్లడైంది. ఆమె ఇచ్చిన రిజిస్టర్ చిరునామా సరైందని కాదని 2016లో అధికారులు గుర్తించారు. 2021లో ఆమెను అధికారికంగా విధుల నుంచి తప్పించారు.

### అంకారాలోనే అసలు కుట్రకు ప్రణాళిక

ఇక, టెర్రర్ మాడ్యూల్‌లోని సభ్యులు ఐఎస్ఐ హ్యాండర్ ఉకాసాను కలిసేందుకు తుర్కియేలో పర్యటించారని తెలుస్తోంది. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్, ఫరీదాబాద్ మాడ్యూల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజావత్ ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫావమ్‌లో అక్తర్ ఉమర్‌తోపాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్‌తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ పర్యటనలో డిసెంబర్ 6 దాడికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలుస్తోంది.

# సౌదీలో ఘోర దుర్ఘటన

**- రోడ్డు ప్రమాదంలో 45మంది యాత్రికుల దహనం**
**- డీజిల్ ట్యాంకర్న్ ఢీకొన్న యాత్రికుల బస్సు**
**- మృతులంతా హైదరాబాదీలే..**
**- ప్రాణాలతో బయటపడిన అబ్దుల్ షోయబ్**



సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తున్న బస్సు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనదంతో దుర్ఘటన చోటుచేసుకుంది. మక్కా యాత్ర ముగించుకుని మదీనా వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. "మొత్తం 54మంది బృందం నవంబరు 9న హైదరాబాద్ నుంచి జెద్దాకు వెళ్లింది. నవంబరు 23 వరకు టూర్ ప్లాన్ చేశారు. వీరిలో నలుగురు వ్యక్తులు నిన్న కారులో మదీనాకు వెళ్లారు. మరో నలుగురు మక్కాలోనే ఉండిపోయారు. మిగతా 46మంది మక్కా నుంచి మదీనాకు బస్సులో బయల్దేరారు. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు ప్రమాదవశాత్తూ చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టింది.ప్రమాదంలో 45మంది చనిపోయారు. అబ్దుల్ షోయబ్ అనే వ్యక్తి ఒక్కరే ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో ఉన్నాడు" అని సజ్జనార్ తెలిపారు. మృతుల్లో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ తదితర ప్రాంతాలకు చెందిన వారున్నట్టు తెలుస్తోంది.

సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల ప్రాంతంలో (భారత కాలమానం ప్రకారం) ఘటన చోటుచేసుకుంది. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం నేపథ్యంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్టు జెద్దాలోని భారత ఎంబసీ వెల్లడించింది.

**మృతులంతా హైదరాబాదీలే: హజ్ కమిటీ**

సౌదీ ప్రమాదంలో 45మంది మృతి చెందారని, వారంతా హైదరాబాద్‌కు చెందిన వారేనని హజ్ కమిటీ పేర్కొంది. ప్రమాదంలో 18మంది మహిళలు, 17మంది పురుషులు, 10మంది చిన్నారులు మృతి చెందినట్టు తెలిపింది. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా పర్యాటకులంతా జెద్దాకు వెళ్లారని పేర్కొంది.

# 'ఎప్‌స్టీన్'పై ట్రంప్ యూ-టర్న్

**- ఫైల్స్ బహిర్గతం బిల్లుకు ట్రూత్ సోషల్‌లో మద్దతు**
**- హౌస్‌లో బిల్లు గెలవొచ్చన్న అంచనాలే మద్దతుకు కారణం**



ఎప్‌స్టీన్ ఫైల్స్ విషయంలో దాయడానికి ఏమీ లేదు. ఫైల్స్‌ను బహిర్గతం చేసే బిల్లుకు మద్దతివ్వండి' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టడం సంచలనమైంది. అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను బహిర్గతం చేసే విషయంలో ఇప్పటి వరకూ వ్యతిరేకిస్తూ వచ్చిన ట్రంప్.. అకస్మాత్తుగా యూ-టర్న్ తీసుకోవడం అమెరికాలో సంచలనంగా మారింది. రిపబ్లికన్ పార్టీ విజయాలనుంచి దృష్టి మరల్చడానికే 'రాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లు సృష్టించిన తప్పుడు ప్రచారంగా ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసును తేల్చిపడేశారు. రిపబ్లికన్లు మళ్లీ అమెరికా ప్రయోజనాలపై దృష్టి కేంద్రీకరించాలని ఆ పోస్టులో ట్రంప్ కోరారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ బహిర్గతం చేయాలనే అంశంపై రిపబ్లికన్ పార్టీలోనే తీవ్ర విభేదాలు తలెత్తాయి. ట్రంప్‌నకు గట్టి మద్దతుదారైన జార్జియా ప్రతినిధి మార్జోరీ టేలర్ గ్రీన్.. బిల్లుకు మద్దతివ్వడంతో ట్రంప్ ఆమెపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే, బిల్లు ఆమోదానికి కావాల్సినన్ని ఓట్లు వచ్చే అవకాశం ఉండటంతోనే ట్రంప్ మాట మార్చి ఉంటారన్నది విశ్లేషకుల అభిప్రాయం.

ఈ వారంలోనే హౌస్‌లో ఎప్‌స్టీన్ ఫైల్స్ బహిర్గతానికి సంబంధించిన బిల్లు ఓటింగుకు వచ్చే అవకాశముంది. ట్రంప్ వ్యతిరేకిస్తున్నప్పటికీ.. రిపబ్లికన్లు పెద్దఎత్తున మద్దతిస్తారన్న అంచనాలు లేకపోలేదు. కెంటకీ ప్రతినిధి థామస్ మాస్సీ మాట్లాడుతూ.. దాదాపు 100 లేదా అంతకంటే ఎక్కువమంది రిపబ్లికన్లు బిల్లుకు ఓటు వేసే అవకాశం ఉందన్నారు. వీటోను తిప్పికొట్టగలిగే మెజారిటీ రావాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. మాస్సీతోపాటు కాలిఫోర్నియా ప్రతినిధి రోఖన్నా కలిసి ఈ బిల్లుపై ఓటింగ్ జరిపించడానికి గతంలో 'డిశ్చార్జ్ పిటిషన్' ప్రవేశపెట్టారు.

ట్రంప్‌నకు సంబంధముందా?

ఎప్‌స్టీన్ కేసు ఫైల్స్‌లో ట్రంప్ పేరూ ఉన్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఎప్‌స్టీన్‌తో పరిచయం ఉన్నప్పటికీ.. ఆయన ఎలాంటి తప్పూ చేయలేదని వైట్‌హౌస్ స్పీకర్ జాన్సన్ అన్నారు. ఇటీవల 2019నాటి ఈ-మెయిల్ ఒకటి బయటపడింది. దానిలో ట్రంప్‌నకు "ఆ అమ్మాయిల గురించి తెలుసు" అని రాసి ఉంది.

# కాంగోలో ఘోర ప్రమాదం

**రాగి గనిలో 32మంది దుర్మరణం**



ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాగి గనిలోని వంతెన కూలి సుమారు 32 మంది చనిపోయినట్లు సమాచారం. బ్రిడ్జి కూలిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి, లువాలాబా ప్రొవిన్స్‌లోని కలాండో సైట్‌లో శనివారం ప్రమాదం చోటచేసుకున్నట్టు అధికారులు తెలిపారు. ఈ మైనింగ్ సైట్‌లో నిత్యం వందలాది కార్మికులు పనిచేస్తుంటారు. మైనింగ్ వద్ద కాల్పుల శబ్దం వినిపించడంతో ఇరుకైన వంతెనపై కార్మికులు పరుగులు తీశారని, దీంతో అది కుప్పకూలినట్టు మైనింగ్ ఏజెన్సీ పేర్కొంది. కాంగోలోని చాలామంది ప్రజలకు ఈ రాగి మైనింగ్ జీవనాధారం. కనీసం 15-20 లక్షలమంది ఈ గని ద్వారా ఉపాధి పొందుతున్నారు. పరోక్షంగా లక్షలాదిమంది దీనిమీద ఆధారపడి బతుకుతున్నారు. కనీస భద్రతా చర్యలు లేకపోవడంతో గతంలో ఈ గనిలో ప్రమాదాలు జరిగి చాలామంది మృతిచెందారు.

# ఇది మరీ విడ్డూరం!

**- తాను సృష్టించిన మగడినే మనువాడిన జపాన్ మహిళ**
**- ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్న ప్రతీకాత్మక వివాహం**



జపాన్‌కు చెందిన 32 ఏళ్ల కానో అనే యువతి చేసుకున్న ప్రతీకాత్మక వివాహవేడుక ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. చాట్ జీపీటీ ద్వారా తాను సృష్టించిన కృత్రిమ మేధ (ఏఐ) భాగస్వామిని ఆమె మనువాడటమే దీనికి కారణం. కానో ఇదివరకే ఓసారి ప్రేమలో విఫలమైంది. దీంతో ఎమోషనల్ సపోర్ట్ కోసం, ఒంటరితనాన్ని అధిగమించేందుకు చాటి జీపీటీలో మాట్లాడడం మొదలుపెట్టింది. అది తనకు నమ్మకం, ధైర్యాన్నిచ్చింది. ఆ తరువాత చాటి జీపీటీలో ఓ పాత్రకు ప్రాణం పోసింది. తన డిజిటల్ ప్రియుడికి లున్ క్లాస్ అని పేరు పెట్టింది. తనతో మాటలు కలిశాక అతడిని గత వేసవిలో పశ్చిమ జపాన్‌లోని ఒకాయామాలో ప్రేమ వివాహం చేసుకుంది. వివాహ దుస్తుల్లో అమ్మాయి మెరవగా.. ఆమె ఏఐ భాగస్వామి వరుడిగా స్మార్ట్‌ఫోన్‌లో దర్శనమిచ్చాడు. ఏఆర్ (అగ్మెంటెడ్ రియాలిటీ) గ్లాసెస్ సాయంతో వీరిద్దరికీ వివాహం జరిగింది. ఈమేరకు ఆర్ఎస్కే సాన్యో బ్రాడ్‌కాస్టింగ్ తన కథనంలో వెల్లడించింది. వీరి వివాహ వేడుకలో ఏఆర్ గ్లాసెస్ ధరించి, తన పక్కనే 'క్లాస్' రూపం కనిపించేలా చూసుకుంది. అలా వీరిద్దరూ ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకను 2డీ క్యారెక్టర్ వెడ్డింగ్స్‌లో నిపుణులైన వెడ్డింగ్ ప్లానర్లు నిర్వహించారు.

# హసీనాకు మరణ శిక్ష



- ఢాకా అల్లర్ల కేసులో ఐసీ ట్రైబ్యునల్ సంచలన తీర్పు
- తన వ్యతిరేకులను చంపేయమని ఆదేశించారంటూ న్యాయమూర్తి వ్యాఖ్య
- మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌కూ మరణ శిక్ష
- న్యాయమూర్తులు పక్షపాతంతో వ్యవహరించారు: హసీనా
- ఢాకాలో హై అలర్ట్.. ఆందోళనలకు దిగితే కనిపిస్తే కాల్చివేత

1400మంది మృతికి కారణమైన బంగ్లాదేశ్ అల్లర్ల కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ సంచలన తీర్పు వెలువరించింది. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను దోషిగా పేర్కొంటూ మరణ శిక్ష విధించింది. మానవత్వాన్ని విస్మరించి.. అధికార దాహంతో భయానక నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల నేపథ్యంలో ఆమెపై పలు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటిపై వాదనలు విన్న ఐసీటీ (ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్) సోమవారం హసీనాను దోషిగా నిర్ధారించింది. గత ఏడాది జులై ఆగస్టుల్లో జరిగిన ఆందోళనల్లో 1400మంది మృతి చెందినట్టు ఐసీటీ న్యాయమూర్తి దర్యాప్తు నివేదికలోని అంశాన్ని పునరుద్ఘాటించారు. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న వారిని చంపేయమని హసీనా ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. కేసులో మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌కు సైతం కోర్టు మరణశిక్ష విధించింది. పోలీస్ మాజీ చీఫ్ చౌధురీ అబ్దుల్లా అల్-మాముకు ఐదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆగస్టు 5న ఢాకాలో నిరసనకారులపై ఆర్మీ కాల్పులు జరిపిందని, వారిపై హెలికాప్టర్లు, ప్రాణాంతక ఆయుధాలు ప్రయోగించాలంటూ హసీనా ఆదేశించారని మరో న్యాయమూర్తి తీర్పులో ప్రస్తావించారు. ఈమేరకు దర్యాప్తు నివేదికను చదివి వినిపించారు. గాయపడినవారికి వైద్యం అందించేందుకు నిరాకరించారన్నారు. ఆమె అధికారంలో ఉండేందుకు బలప్రయోగం చేశారని పేర్కొన్నారు. తీర్పు ఇవ్వడంలో ఏదైనా ఆలస్యం జరిగితే క్షమించాలన్నారు. ఇక తీర్పు నేపథ్యంలో ఐసీటీ చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ముఖ్యంగా రాజధాని నగరం ఢాకాలో హై అలర్ట్ ప్రకటించారు. ఎవరైనా వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ప్రయత్నిస్తే.. వారిని కాల్చివేయాలంటూ ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలిచ్చారు.

విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం దిగిపోయిన షేక్ హసీనా.. గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు చేరుకున్నారు. అప్పటినుంచీ ఆమె ఢిల్లీలోని రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా పలు జాతీయ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తోన్న సంగతి తెలిసిందే. తీర్పుకు ముందు కూడా తన దేశాన్ని ఉద్దేశించి హసీనా సందేశం విడుదల చేశారు. ఎవరూ బాధపడొద్దని అవామీ లీగ్ కార్యకర్తలను కోరారు. "నేను బతికే ఉన్నాను.. ఉంటాను. ప్రజల సంక్షేమం కోసం నా పనిని ప్రారంభిస్తాను. వాళ్లు ఏ తీర్పు అయినా ఇవ్వనివ్వండి, నాకు సంబంధం లేదు. దేవుడిచ్చిన ప్రాణం దేవుడే తీసుకుంటాడు. అప్పటివరకు నా ప్రజల కోసం పనిచేస్తాను. ఈ దేశం కోసం నా తల్లిదండ్రులు, తోబుట్టువులను పోగొట్టుకున్నాను. వారు నా ఇంటిని కాల్చివేశారు. గోనో భవన్ (బంగ్లా ప్రధానమంత్రి అధికారిక నివాసం) నా ఆస్తి కాదు, ప్రభుత్వానిది. నేను దేశం వీడిన తర్వాత దానిలో లూటీ జరిగింది. అది విప్లవమని వారు చెప్తున్నారు. గూండాలు, ఉగ్రవాదులు విప్లవాన్ని తీసుకురాలేరు" అని ఆమె మండిపడ్డారు.

**న్యాయమూర్తులు పక్షపాతంతో వ్యవహరించారు: హసీనా**

ఐసీటీ విధించిన మరణశిక్షను మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. 'తీర్పు మోసపూరితం. ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం కుట్రపూరితంగా నాకు శిక్ష పడేలా చేసింది' అని ఆరోపించారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు న్యాయమైన అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమూర్తులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్నారు..

మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని హసీనా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన, విద్య, ఉద్యోగాలు, అభివృద్ధివంటి విషయాల్లో తన హయాంలో ఎన్నో చర్యలు తీసుకున్నామన్నారు. 2010లో బంగ్లాదేశ్‌ను అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో చేరేలా తమ ప్రభుత్వం నడిపించిందని గుర్తు చేశారు. మయన్మార్‌లో హింస చెలరేగడంతో బంగ్లాకు పారిపోయి వచ్చిన లక్షలాది రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించామన్నారు. మానవ హక్కులపట్ల శ్రద్ధ లేకపోతే ఇవన్నీ ఎందుకు చేస్తామని ప్రశ్నించారు. మరోవైపు హసీనాకు వ్యతిరేకంగా తీర్పు వెలువడటంతో బంగ్లాలోని అవామీ లీగ్ పార్టీ మంగళవారం దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిస్తూ.. బంద్ ప్రకటించింది.

స్పోర్ట్స్ చైతన్యరథం

కథ అడ్డం తిరుగుతున్నా..

# పిచ్‌ల విషయంలో మారని భారత్ తీరు!

స్వదేశంలో టెస్ట్ మ్యాచ్‌ల్లో ఎదురులేని పరిస్థితి నుంచి దారుణ ఓటముల దిశగా భారత్ పరిస్థితి దిగజారుతోంది. భారత్‌లో టెస్టులు ఆడేందుకు విదేశీ జట్లు వస్తున్నాయంటే.. సిరీస్‌ను ఎంత తేడాతో గెలుచుకుంటామనే విషయంలోనే సందేహాలుండేవి తప్ప.. భారత్ ఓటమి గురించి అభిమానులు కలలో కూడా ఊహించేవారు కాదు. కానీ నిరుడు న్యూజిలాండ్ జట్టు 3-0తో టీమ్ ఇండియాను వైట్‌వాష్ చేసి దిమ్మదిరిగే షాకిచ్చింది. అదేదో అనుకోకుండా జరిగిపోయిందని.. ఆ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ఇకపై సొంతగడ్డలో ఒకప్పటి ఆధిపత్యాన్ని భారత్ కొనసాగిస్తుందని ఆశించారు అభిమానులు. కానీ ఇప్పుడు దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత జట్టు నాణ్యతను, వ్యూహ నైపుణ్యాలను ప్రశ్నార్థకం చేస్తోంది. స్వదేశంలో టీమ్ ఇండియా ఆధిపత్యం గత వైభవం కాబోతోందా అన్న సందేహాలు కలుగుతున్నాయి.

సుదీర్ఘ కాలం పాటు సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోని చరిత్ర టీమ్ ఇండియాది. ఆ రికార్డుకు తెరదించుతూ గత ఏడాది న్యూజిలాండ్.. భారత్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి సంచలనం రేపింది. అప్పటి వరకు తమకు మాత్రమే అనుకూలించేట్లు స్పిన్ పిచ్‌లను తయారు చేసుకుని ఉపఖండేతర జట్లపై ఆధిపత్యం చూపిస్తుందని భారత్‌పై విమర్శలు కూడా ఉండేవి. అందుకు తగ్గట్టే మన స్పిన్నర్లు విజృంభించి ప్రత్యర్థి జట్ల బ్యాటర్లను చుట్టేసేవాళ్లు. అదే సమయంలో మన బ్యాటర్లు ప్రత్యర్థి స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొనేవాళ్లు. ఒక ప్రణాళిక ప్రకారం ఆట సాగిపోయేది. కానీ కివీస్‌తో సిరీస్‌లో కథ పూర్తిగా అడ్డం తిరిగింది. స్పిన్ పిచ్‌లను న్యూజిలాండ్ బాటర్లు మనకన్నా సమర్థంగా ఉపయోగించుకున్నారు. ఈ అనుభవం నుంచి భారత్ పాఠాలు నేర్చుకుని, ఇకపై జాగ్రత్తగా ఉంటుందని అభిమానులు ఆశించారు. అయితే గత నెల బలహీన వెస్టిండీస్‌పై సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన టీమిండియా.. ఇప్పుడు దక్షిణాఫ్రికాపై చతికిలపడింది. స్పిన్ ఆడడంలో నేటి తరం భారత బ్యాటర్ల



డొల్లతనం మరోసారి బయటపడిపోయింది.

సొంతగడ్డపై స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లు తయారు చేసుకుని ఇక ఏ మాత్రం విజయాలు సాధించలేమనడానికి ఈ దక్షిణాఫ్రికాతో మ్యాచ్ మరో నిదర్శనం. పిచ్‌ల విషయంలో సమతూకం పాటించాల్సిన అవసరాన్ని ఈ మ్యాచ్ చాటిచెప్పింది. తొలి రెండు రోజుల్లో బ్యాటర్లకు అవకాశం ఉండి.. కొంతమేర పేసర్లకూ సహకరించి.. మూడో రోజు నుంచి బంతి తిరిగేలా ఉండే పిచ్‌లు భారత్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ సమతూకమే దెబ్బ తింటోంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో రెండో రోజే బంతి విపరీతంగా తిరుగుతూ, బాగా బౌన్స్ అవుతూ బ్యాటర్లకు చుక్కలు చూపించింది మూడో రోజు స్పిన్నర్లు మరింత ప్రమాదకరంగా తయారయ్యారు. నాణ్యమైన స్పిన్‌ను ఎదుర్కోవడంలో భారత బ్యాటర్ల బలహీనత కూడా టీమిండియాకు ఓటమికి దారి తీసింది. నిరుడు న్యూజిలాండ్, ఇప్పుడు దక్షిణాఫ్రికా బలమైన స్పిన్ దళంతో భారత్ పర్యటనకు వచ్చాయి. మన బౌలర్లకు దీటుగా, ఇంకా చెప్పాలంటే అంతకుమించి పిచ్‌లను ప్రత్యర్థి జట్లు ఉపయోగించుకుని భారత్‌ను దెబ్బ తీశాయి. ఈ నేపథ్యంలో పూర్తిగా స్పిన్‌కు సహకరించే పిచ్‌ల విషయంలో పునరాలోచించుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. బ్యాటుకు, బంతికి సమానంగా సహకరించేలా.. మూడో రోజు నుంచే బంతి తిరిగేలా పిచ్‌లు సిద్ధం చేసుకోవడం ఉత్తమం. అంతకంటే ముందు స్పిన్ బౌలింగ్‌ను ఆడడంలో మన బ్యాటర్లకు మరింత కసరత్తు అత్యావశ్యకం.

పూర్తిగా స్పిన్నర్లకు మద్దతిచ్చేలా పిచ్‌ను తయారు చేసుకుని, నలుగురు స్పిన్నర్లకు తుది జట్టులో చోటిచ్చిన టీమిండియాకు.. ఈ వ్యూహంతో గట్టి ఎదురు దెబ్బే తగిలింది. నాలుగో స్పిన్నర్‌కు చోటు ఇవ్వడం కోసం ఒక స్పెషలిస్టు బ్యాటర్‌ను కూడా తగ్గించుకుంది. కీలకమైన మూడో స్థానంలో ఆడుతున్న సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టింది. అసలే ఒక బ్యాటర్ తగ్గాడు. మరోవైపు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు దూరమయ్యాడు. దీంతో భారత్ భారీ మూల్యమే చెల్లించుకుంది. నలుగురు స్పిన్నర్లను ఎంచుకున్నారన్న మాటే కానీ.. వాషింగ్టన్ సుందర్‌ను బౌలింగ్లో ఉపయోగించుకున్నదే లేదు. అతను మ్యాచ్ మొత్తంలో ఒక్క ఓవరే వేశాడు. అమాత్రం దానికి స్పిన్ ఆల్‌రౌండర్ ఎందుకు? దాని బదులు స్పెషలిస్టు బ్యాటర్నే ఎంచుకోవడం మంచిది కదా?

ప్రత్యర్థి జట్ల స్పిన్ బలాలను భారత్ తక్కువగా అంచనా వేసి దెబ్బ తింటున్న సంగతి స్పష్టం. నిరుడు న్యూజిలాండ్‌ను, ఇప్పుడు దక్షిణాఫ్రికాను భారత్ తేలిగ్గా తీసుకుంది. కివీస్ అనుభవం తర్వాత కూడా భారత్.. సఫారీ స్పిన్నర్ల నుంచి ఎదురయ్యే ముప్పును గ్రహించలేకపోయింది. భారత్‌కు రావడానికి ముందు పాకిస్థాన్‌లో సౌతాఫ్రికా టెస్టు సిరీస్ ఆడింది. అందులో హార్మర్ 13 వికెట్లతో విజృంభించాడు. కేశవ్ మహరాజ్ కూడా అదరగొట్టాడు. ఆ ప్రదర్శన చూసి అయినా భారత్ అప్రమత్తం కావాల్సింది. కానీ ప్రత్యర్థి బలాన్ని సరిగా అంచనా వేయకుండా స్పిన్ పిచ్ తయారు చేయించుకుని బోల్తా కొట్టింది. మరి రెండో టెస్టుకు పిచ్, కూర్పు విషయంలో భారత వ్యూహ బృందం ఏం చేస్తుందో చూడాలి.

## ఓటమెరుగని బవుమా



సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా చరిత్ర సృష్టించాడు. 148 ఏళ్ల టెస్టు చరిత్రలో ఏ కెప్టెన్‌కు సాధ్యం కానీ అద్భుతమైన రికార్డును బవుమా సొంతం చేసుకున్నాడు. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టులో బవుమా నాయకత్వంలో సౌతాఫ్రికా అద్భుతమైన విజయాన్ని అందుకుంది. 30 పరుగుల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ గెలుపుతో బవుమా ఓ అరుదైన రికార్డ్ క్రియేట్ చేశాడు.

2021 మార్చిలో క్వింటన్ డికాక్ నుంచి దక్షిణాఫ్రికా పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బవుమా బాధ్యతలు స్వీకరించాడు. తద్వారా సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ఫుల్‌టైమ్ కెప్టెన్‌గా నియమితుడైన మొదటి నల్లజాతి ఆఫ్రికన్ ప్లేయర్ గా అతడు చరిత్ర సృష్టించాడు. 2022లో టెస్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కెప్టెన్‌గా బవుమా పర్వాలేదనిపించాడు. టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఓటమి ఎరుగని నాయకుడిగా కొనసాగుతున్నాడు. అతడి కెప్టెన్సీలో సౌతాఫ్రికా ఇప్పటివరకు ఒక్క టెస్టు మ్యాచ్‌లో కూడా ఓటమి చెందకపోవడం గమనార్హం.

టెంబా బవుమా కెప్టెన్సీలోనే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025ను దక్షిణాఫ్రికా జట్టు సొంతం చేసుకుంది. 27 ఏళ్ల తర్వాత సౌతాఫ్రికా గెలుచుకున్న తొలి ఐసీసీ టైటిల్ ఇదే కావటం గమనార్హం. టెంబా బవుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు 11 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. అందులో 10 విజయాలు ఉండగా, ఒక్క మ్యాచ్ డ్రా అయింది. తద్వారా 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలి 11 టెస్టుల్లో పది విజయాలు సాధించిన ఏకైక కెప్టెన్‌గా బవుమా ప్రపంచ రికార్డు క్రియేట్ చేశాడు. కోల్‌కతా మ్యాచ్ లో రెండో ఇన్నింగ్స్ లో బవుమా ఆట తీరు ప్రశంసలు అందుకుంది. ఒక వైపు వికెట్లు పడుతున్నా.. తాను మాత్రం ఏకాగ్రతను కోల్పోకుండా స్కోరు బోర్డును ముందుకు నడిపించి.. సౌతాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని అందరితో శహభాష్ అనిపించుకుంటున్నాడు.

## మన బ్యాటర్లు స్పిన్ ఆడలేక పోతున్నారు..

ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమి పాలు కావటంతో టీమ్ మేనేజ్‌మెంట్‌పై పలువురు మాజీ ఆటగాళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనం పన్నిన స్పిన్ ఉచ్చులే మనల్నే ఇరికించి ప్రత్యర్థి జట్లు విజయం సాధిస్తున్నాయని విమర్శిస్తున్నారు. మన బ్యాటర్లు స్పిన్‌ను సమర్థవంతంగా ఆడలేకపోతున్నారంటున్నారు.



స్పిన్‌కు ఎక్కువగా అనుకూలించే పిచ్‌లు తయారుచేయడాన్ని విమర్శిస్తూ ఇలాంటి చర్యలతో టెస్టు క్రికెట్ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తప్పుబట్టాడు. ఎన్నో ఏళ్లుగా ఇలాంటి పిచ్‌లు రూపొందిస్తున్నారు. కానీ బ్యాటర్ల నాణ్యత గురించి ఆలోచించడంలేదు. మనవాళ్లు ఆడిన విధానం తప్పు. క్రీజు వదిలి బయటికి వచ్చి ఆడలేదు. బ్యాటర్లకు పరుగులు ఎలా రాబట్టాలో తెలియని పిచ్‌లను తయారుచేయడం ఎందుకని బజ్జీ ప్రశ్నించాడు.




భారత బ్యాటర్లలో స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనే సామర్థ్యం బాగా క్షీణిస్తోందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల సంఖ్య పెరగడం కూడా దీనికి ఓ కారణమని పేర్కొన్నాడు. ఇందులో పేస్ బౌలింగ్ ఎక్కువగా ఉంటుంది. ఒకప్పుడు మన మంది స్పిన్ ఆడటంలో మాస్టర్లం. ఇప్పుడు మన బ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోలేకపోతున్నారు. కోల్‌కతా మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్‌కు రాడని తెలిసినా భారత బ్యాటర్లు పూర్తి రక్షణాత్మకంగా ఆడారు. సౌతాఫ్రికా స్పిన్నర్లు సైమన్ హర్మర్, కేశవ్ మహరాజ్ పిచ్‌ను బాగా ఉపయోగించుకున్నారు. టీమ్ ఇండియా ఆటగాళ్లలో టాప్-7లో కనీసం ఇద్దరూ దూకుడుగా ఆడినా భారత్ మ్యాచ్ గెలిచేదని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు.



కోల్‌కతాలో భారత్ ఓటమిపై మాజీ బ్యాటర్ చెతేశ్వర్ పుజారా స్పందించాడు. ఈ ఓటమి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నాడు. కోహ్లి, రోహిత్, అశ్విన్ వంటి దిగ్గజాల నిష్క్రమణతో ప్రస్తుతం జట్టు పరివర్తన దశలో ఉన్నప్పటికీ ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా స్వదేశంలో మ్యాచ్‌లు ఓడిపోవడం ఏమాత్రం ఉపేక్షించదగ్గ విషయం కాదన్నాడు. ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను స్పిన్తో వణికించి విజయం సాధించాలనుకున్న భారత్.. అదే అస్త్రానికి బోల్తాపడింది. భారత బ్యాటర్లు స్పిన్ పిచ్‌లపై మెరుగ్గా ఆడేందుకు కొత్త మార్గం కనుగొనాలి. ఫుట్‌వర్క్ ఉపయోగించి స్వీప్ షాట్లు ఆడాలి. సానుకూల దృక్పథంతో బ్యాటింగ్ చేయాలి. ఇలాంటి టర్నింగ్ పిచ్‌లు కావాలనుకున్నప్పుడు బ్యాటింగ్ కోచ్ ఈ విషయం గురించి బ్యాటర్లతో మాట్లాడాలి. జట్టు సమావేశాల్లో ఈ అంశంపై చర్చించాలి. టర్నింగ్ పిచ్‌లకు తగ్గట్టుగా వ్యూహాలు రచించి అమలు చేయాలని పుజారా పేర్కొన్నాడు.

## రుతురాజ్ అరుదైన రికార్డ్



టీమిండియా యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ చరిత్ర సృష్టించాడు. లిస్ట్-ఏ క్రికెట్లో (50 ఓవర్ల ఫార్మాట్, అంతర్జాతీయ వన్డేలు సహా) అత్యధిక సగటు కలిగిన భారత ఆటగాడిగా అవతరించాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్లో భాగంగా సౌతాఫ్రికా-ఏ తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో అజేయ అర్ధ సెంచరీ (83బంతుల్లో 68నాటౌట్) సాధించిన తర్వాత రుతురాజ్ లిస్ట్-ఏ సగటు 57.80కి చేరింది. తద్వారా చతేశ్వర్ పుజారాను (57.01) అధిగమించి లిస్ట్-ఏ క్రికెట్లో అత్యధిక సగటు కలిగిన భారత ఆటగాడిగా అవతరించాడు. అంతర్జాతీయంగా చూస్తే.. మొత్తమ్మీద లిస్ట్-ఏ క్రికెట్లో అత్యధిక సగటు కలిగిన ఆటగాళ్ల జాబితాలో రుతురాజ్ కంటే ముందు కేవలం ఒకే ఒక ఆటగాడు ఉన్నాడు. ఆస్ట్రేలియా పరిమిత ఓవర్ల క్రికెట్ దిగ్గజం మైఖేల్ బెవాన్ (57.86) మాత్రమే రుతురాజ్ కంటే ముందున్నాడు.

**లిస్ట్-ఏ క్రికెట్లో అత్యధిక సగటు కలిగిన టాప్-5 బ్యాటర్లు..**

మైఖేల్ బెవాన్-57.86 (427 ఇన్నింగ్స్)
రుతురాజ్ గైక్వాడ్-57.80 (85 ఇన్నింగ్స్)
సామ్ హెయిన్-57.76 (64 ఇన్నింగ్స్)
చతేశ్వర్ పుజారా-57.01 (130 ఇన్నింగ్స్)
విరాట్ కోహ్లి-56.66 (339 ఇన్నింగ్స్)

ఇప్పటివరకు కెరీర్లో 85 లిస్ట్-ఏ ఇన్నింగ్సులు ఆడిన రుతురాజ్ 17 శతకాలు, 18 అర్ధ శతకాల సాయంతో 4509 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్లో అతని అత్యధిక స్కోర్ 220 నాటౌట్‌గా ఉంది.


## రాజస్థాన్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ఐపీఎల్- 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ జట్టు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే కెప్టెన్ సంజు శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేసి రవీంద్ర జడేజా, సామ్ కరన్‌ను జట్టులోకి తీసుకున్న ఆ జట్టు.. కోచింగ్ స్టాఫ్‌లోనూ మార్పులు చేస్తోంది. ఆ ఫ్రాంఛైజీకి డైరెక్టర్ ఆఫ్ క్రికెటర్‌గా ఉన్న కుమార సంగక్కర ను ప్రధాన కోచ్ గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. సంగక్కర ఇప్పుడు ఈ రెండు బాధ్యతలను చూడనున్నాడు. అదే విధంగా బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న విక్రమ్ రాథోడ్‌ను ప్రధాన అసిస్టెంట్ కోచ్‌గా ప్రమోట్ చేసింది. ఇంగ్లాండ్ మాజీ ఫస్ట్-క్లాస్ క్రికెటర్ ట్రెవర్ పెన్నీని తిరిగి అసిస్టెంట్ కోచ్‌గా నియమించింది.

సంగక్కర 2021-2024 మధ్య రాజస్థాన్ హెడ్ కోచ్‌గా పనిచేశాడు. ఈ నాలుగేళ్లలో ఆ జట్టు రెండుసార్లు ప్లేఆఫ్స్‌కు వెళ్లింది. 2022లో ఫైనల్‌కు కూడా చేరింది. ఐపీఎల్ ఆరంభ సీజన్ 2008 తర్వాత రాజస్థాన్ ఫైనల్ చేరడం అదే తొలిసారి. కానీ, టైటిల్ పోరులో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడి రన్నరప్ తో సరిపెట్టుకుంది. గత సీజన్లో ద్రావిడ్ మార్గనిర్దేశకత్వంలో రాజస్థాన్ పేలవ ప్రదర్శన చేసింది. 14 మ్యాచ్లో నాలుగే గెలిచి చాలా ముందుగానే ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది.. ఇక సంజు శాంసన్ సీఎస్కే గూటికి చేరడంతో కొత్త కెప్టెన్ ఎవరనేది ఆసక్తికరంగా మారింది. యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ కెప్టెన్సీ రేసులో ముందున్నట్లు తెలుస్తోంది.

## రజని, బాలయ్యలకు
# అరుదైన గౌరవం




తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, నటసింహం బాలకృష్ణలకు అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకల్లో వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ వేడుకల్లో 'రజని, బాలయ్య'లను సన్మానించబోతున్నారు. ఈ విషయాన్ని కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ తాజాగా వెల్లడించడం విశేషం. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ సమక్షంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ మురుగన్ మాట్లాడుతూ.. 'సినీ ప్రయాణంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్, బాలకృష్ణను సన్మానించబోతున్నాం. ఇది భారతీయ సినిమారంగంలోనే ఒక మైలురాయి అని చెప్పొచ్చు. అందుకే, వారి కృషికి గుర్తింపుగా ఇఫి ముగింపు వేడుకల్లో వారిని సన్మానించనున్నాం" అని మురుగన్ చెప్పుకొచ్చారు. సినీరంగం ప్రతిష్ఠాత్మకంగా భావించే 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' (ఇఫి) అవార్డుల వేడుక నవంబర్ 20నుంచి 28 వరకూ గోవా వేదికగా జరగనుంది.

# ఓటీటీకి.. బైసన్



తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే "బైసన్". దర్శకుడు మారి సెల్వరాజ్ తెరకెక్కించిన రూరల్ అండ్ రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా ఇది. ఐతే, చిత్రానికి తమిళ నాడులో మంచి ఆదరణ లభించింది.. కానీ తెలుగు రాష్ట్రాల్లో అంత గొప్ప స్పందన రాలేదు. ఇప్పుడు ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ కారణంగా తిరిగి వార్తల్లోకి వచ్చింది. బైసన్ నవంబర్ 21నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ సంస్థ అధికారికంగా ప్రకటించింది. అయితే, సినిమా కేవలం తమిళం మరియు తెలుగుకే పరిమితం కాకుండా.. అటు హిందీ, కన్నడ మరియు మలయాళంలోనూ విడుదలవుతుండటం విశేషం. ఇక సినిమాలో అనుపమ పరమేశ్వరన్, రజిష విజయన్‌లు హీరోయిన్లుగా నటించగా.. సమీర్ నాయర్, దీపక్ సీగల్, పా రంజిత్, అదితి ఆనంద్‌లు నిర్మించారు. ఏదేమైనా.. ఈ సినిమాతో ధృవ్ 70 కోట్ల క్లబ్‌లో చేరాడు.

# పుష్పతో ఈ పాత్రను పోల్చొద్దు

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ'. ఇందులో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. "పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికీ.. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదు" అని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోదాథామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. "ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్.. అతనొక దొంగ. ఇక్కడ చాలామంది అతన్ని శాండల్ మోహన్ చిన్న వీరప్పన్ అని పిలుస్తారు" అంటూ సాగిన ట్రైలర్ హీరో మాస్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# లేటైనా.. పజిలిచ్చిన జక్కన్న!



సాధారణంగా ప్రతి సినిమా మొదలు పెట్టడానికి ముందే -కథను చెప్పేయడం దర్శకుడు రాజమౌళి స్టైల్. ఈసారి రొటీన్‌కు భిన్నంగా కథను మాటలరూపంలో కాకుండా.. దృశ్య రూపంలోనే చెప్పాలనుకున్నట్టు -గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో వెల్లడించారు. చెప్పినట్టే.. టైటిల్ అనౌన్స్‌మెంట్ ఫీస్ట్‌లో -'వారణాసి'.. గురించి ఒక్కమాట చెప్పకుండా తాను తీయబోయే సినిమా స్థాయి ఏంటో యావత్ సినీ ప్రపంచానికి మరోసారి చూపించారు రాజమౌళి. మహేశ్ బాబు హీరోగా దర్శక ధీరుడు రూపొందిస్తున్న యాక్షన్ అడ్వెంచరే -వారణాసి. ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మొన్నటి గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో టైటిల్‌తోపాటు, చిత్ర కథ నేపథ్యాన్ని తెలిపేలా విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. ఆ వీడియోలోనే -తాను చెప్పదలచుకున్న కథను చెప్పేశారు రాజమౌళి.

గ్లోబ్ ట్రాటర్ వీడియోలో -జక్కన్న మైక్రో డీటెయిల్స్ వదిలిన విషయం పట్టిపట్టి వెతికితే తప్ప దొరకడం కష్టం. వీడియో 44వ సెకండ్ దగ్గరే ఆకాశం నుంచి ఉల్క అంటార్కిటిక్ మంచు ప్రదేశంలో పడినప్పుడు.. దాని వెనుకనున్న పర్వతంపై కొందరు.. కింద నీటిలో చిన్న బోట్‌పై ఇంకొందరు కనిపిస్తారు. అంటే ఆ పర్వతంలో ఏదైనా దాగివుంటే దాన్ని వెలికి తీసేందుకు వచ్చిన విషయం కథలో భాగమై ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక నెక్స్ట్ కట్ ఒక నిమిషం ఒక సెకండ్ దగ్గర మంచులో ఇరుక్కుపోయిన రెండు ముక్కల పడవ కనిపించడం.. తర్వాత ప్యారాచూట్‌లో ఎగురుతూ వస్తున్న షాట్ ఈజీగా కనిపెట్టే విధంగానే ఉంది. ఆ తర్వాత ఒక నిమిషం 14వ సెకనునుంచి నీటిలో నీటి ఏనుగుల సముదాయానికి కొంచెం దూరపు ఒడ్డున కొందరు చేపలు పడుతున్నట్టు కనిపిస్తుంది. అలా ఉగ్రబట్టి గుహలో ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన సన్నివేశానికి లింక్ చేసుకుని ఊహించుకుంటున్నారు. ఇంకా గమనిస్తే ఆ కింద అంతా కొందరు గన్స్ పట్టుకొని.. పైన ఒక దగ్గర ఓ వ్యక్తి కొండ చరియ అంచున కనిపిస్తున్నాడు. అది మహేష్‌బాబే అని చాలా మంది అనుకుంటున్నారు. కానీ హీరోయిన్‌ని కాపాడే సన్నివేశమైతే ఇద్దరికీ అంత దూరం ఎందుకుంటుంది? ఇక్కడ ఆడియన్స్ అంచనాలను కన్ఫ్యూజ్ చేసే ప్లే అయి ఉండొచ్చన్న లెక్కలూ కడుతున్నారు.

ఇదే సీన్‌లో కింద గమనిస్తే ఒక ముని హోమంముందు కూర్చుని ఉండటం.. తనపక్కన కపాలాలులాంటివీ కనిపిస్తున్నాయి. ఇక నెక్స్ట్ లంకా నగరానికి చేరుకున్న విజువల్స్‌లో హనుమంతుని తోకపై గుర్రపు బండి.. దాని వెనుక మరొకరు కనిపిస్తున్నారు. అలాగే ఆంజనేయుడు చేతిలో ఏకంగా పెద్ద వృక్షాన్నే పట్టుకొని యుద్ధం చేస్తున్నాడు. అలాగే వానర సైన్యంతో రామునిపై చూపించిన సన్నివేశం చూస్తే కొంచెం ఎడమవైపు వెనుక భాగంలో పర్వతాలన్నీ ఒకే ఆకారంలో కనిపిస్తున్నాయి. ఇక అక్కడే రామబాణం నుంచి నీలి రంగు విజువల్‌తో ఒక ట్రాన్సిక్షన్ మళ్లీ ప్రస్తుతానికి వారణాసికి షిఫ్ట్ అయ్యింది. అయితే ఈ మెరుపుని గమనిస్తే నీటి సుడిగుండంకి పైగా కొన్ని చక్రాలు లాంటివి తిరుగుతూ కనిపిస్తున్నాయి. బహుశా ఇదే టైం ట్రావెల్ పోర్టల్ కావచ్చు అన్న లెక్కలేస్తున్నారు. ఇలా మొత్తానికి చాలానే ఇంట్రెస్టింగ్ అంశాలు పరిచయ గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయన్నది పరిశీలకుల మాట. ఆడియన్స్ అంచనాలు కరెక్ట్ కాకపోవచ్చు. కానీ, జక్కన్న మాత్రం ఫ్యాన్స్ మెదళ్లకు పనిపెట్టి.. ప్రమోషన్ స్ట్రాటజీని ప్రయోగించడాన్ని.. టెక్నీషియన్ పనితనంగానే చెప్పుకోవాలి.

# 'ఫౌజీ'కి ప్రీక్వెల్ ఉందట!




హీరో ప్రభాస్, దర్శకుడు హను రాఘవపూడి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా 'ఫౌజీ'. ఈ సినిమాను రెండు భాగాలుగా తీసుకొస్తున్నట్టు డైరెక్టర్ ప్రకటించారు. ప్రీక్వెల్‌గా రెండో మూవీ ఉంటుందని వెల్లడించారు. తొలిభాగంలో ప్రభాస్ పాత్ర ఒక కోణంలో సాగితే... రెండోభాగంలోని పాత్ర దానికి పూర్తి భిన్నమైందని తెలిపారు. వలస పాలన ప్రధానంగా ప్రీక్వెల్ రూపొందించనున్నామని, వ్యక్తిగతంగా తనకు స్ఫూర్తినిచ్చిన కొన్ని నిజ జీవిత అనుభవాలనూ అందులో యాడ్ చేస్తున్నానని చెప్పారు. ఈ పీరియాడికల్ యాక్షన్ మూవీలో ప్రభాస్ సైనికుడిగా నటిస్తున్నారు. ఇమాన్వి హీరోయిన్. మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్ ఖేర్, రాహుల్ రవీంద్రన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే సగభాగం చిత్రీకరణ పూర్తయిందని సమాచారం. దేశభక్తి అంశాలతో నిండిన సినిమాని వచ్చే ఏడాది ఆగస్టులో విడుదల చేయనున్నట్టు సమాచారం.

# పెళ్లి చేసుకుని తప్పు చేశా



నటి జ్యోతి బోల్డ్ క్యారెక్టర్ ఆర్టిస్టుగా పేరు తెచ్చుకుంది. ఆ మధ్య తెలుగు బిగ్‌బాస్ మొదటి సీజన్‌లోనూ పాల్గొంది. అయితే, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతి తన కెరీర్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. నేను పుట్టింది ఒరిస్సాలో. విశాఖపట్నంలో పెరిగాను. 24 ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నా. మొదట్లో హీరోయిన్ అవుదామనే ట్రై చేశాను. కానీ, వ్యాంప్ తరహా పాత్రలే వచ్చాయి. నిజానికి ఇప్పటికీ ఐటమ్ సాంగ్స్ చేయమని అడుగుతున్నారు' అని జ్యోతి తెలిపారు. జ్యోతి తన పెళ్లి గురించి మాట్లాడుతూ.. 'నా కెరీర్‌లో పెళ్లి చేసుకుని తప్పు చేశాను. పైగా కెరీర్ బాగున్న దశలో పెళ్లి చేసుకున్నాను. అది నా లైఫ్‌లో తప్పటడుగు. అప్పట్లో ఒకబ్బాయిని ప్రేమించాను. వాడు నన్ను మోసం చేశాడు. ఆ కోపంలో నాకు ప్రపోజ్ చేసిన మరో అబ్బాయిని పెళ్లి చేసుకున్నాను. అదే నేను తీసుకున్న పరమ చెత్త నిర్ణయం. బాబు పుట్టిన రెండేళ్లకే మాకు విడాకులయ్యాయి. ఈ కాలం అమ్మాయిలకు ఓ విషయం చెప్పదలచుకున్నా. దయచేసి పెళ్లయినవాడి జోలికెళ్లకండి.. అంతకంటే దారుణం మరొకటి ఉండదు' అని చెప్పుకొచ్చింది జ్యోతి.

# వచ్చే ఏడాదే నా పెళ్లి



వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని నటుడు సాయి దుర్గా తేజ్ క్లారిటీ ఇచ్చారు. నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా తన పెళ్లిపై వస్తోన్న రూమర్స్‌పై స్పష్టతనిచ్చారు. "మంచి చిత్రాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. మీరంతా ఆదరిస్తారని ఆశిస్తున్నా" అని చెప్పారు. ఓ విలేకరి మీ పెళ్లిపై వార్తలు వస్తున్నాయి కదా అని ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది" అని సాయి దుర్గా తేజ్ సమాధానమిచ్చారు. 'సంబరాల ఏటిగట్టు' విషయానికొస్తే.. రోహిత్ కెపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మీ కథానాయిక. ఇటీవల ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నట్టు సాయి దుర్గా తేజ్ తెలిపారు.